

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్


REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్ అక్షరమే ఆయుధం

www.Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 సంచిక : 147 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : ( 21 - 05 - 2023 ) పేజీలు : 10


## ''ఆరెంజ్'' చిత్ర ప్రదర్శన ద్వారా వచ్చిన రూ.1.05 కోట్లు జనసేనకు మద్దతుగా అందజేత



న్యూస్ ( జనస్వరం ) : "అంజనా ప్రొడక్షన్స్" పతాకంపై జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు గారు నిర్మించిన "ఆరెంజ్" చలన చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రదర్శించటం ద్వారా వచ్చిన ఆదాయం రూ. 1.05 కోట్లు జనసేన పార్టీకి మద్దతుగా అందజేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి నాగబాబు చెక్కు రూపంలో ఈ మొత్తం అందజేశారు. "ఆరెంజ్" చలన చిత్రం రెండవ సారి విడుదల చేసి ప్రదర్శించేందుకు కీలక భూమిక పోషించిన సాయి రాజేష్, ధర్మేంద్ర, ఎస్.కె.ఎన్., శివచెర్రీ, శ్రీనాథ్, ఉమా నాగేంద్ర, శ్రీధర్ తదితరులను నాగబాబు ప్రత్యేకంగా అభినందించారు.

## జనసేనకు రూ. కోటి విరాళం అందజేసిన ఆస్ట్రేలియా ఎన్. ఆర్. ఐ. సభ్యులు



న్యూస్ ( జనస్వరం ) : "నా సేన కోసం.. నా వంతు.." కార్యక్రమం కోసం ఆస్ట్రేలియా ఎన్. ఆర్. ఐ. సభ్యులు సేకరించిన రూ. కోటి విరాళం చెక్కు రూపంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి గురువారం అందజేశారు. జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు గారి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా ఎన్. ఆర్. ఐ. సమన్వయకర్తలు రాజేష్ మల్లా, శశిధర్ కొలికొండ, జనసేన నాయకులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, జగదీష్ హరిదాస్, జ్ఞానేశ్వర్ రావ్ పప్పుల, చందు గల్లా పాల్గొన్నారు.

## మీడియాపై వైసీపీ గూండాల దాడిని ఖండిస్తున్నాం : నాదెండ్ల మనోహర్



న్యూస్ ( జనస్వరం ) : సీబీఐ విచారణకు వెళ్లాల్సిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వాహనాన్ని అనుసరిస్తున్న మీడియా సిబ్బందిపై వైసీపీ గూండాలు దాడులకు పాల్పడటం అప్రజాస్వామికమని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఒక ప్రకటనలో విమర్శించారు. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి, హెచ్ఎం టీవీలకు సంబంధించిన విలేకరులను, ఇతర సిబ్బందిని గాయపరచి, వాహనాలను, కెమెరాలను ధ్వంసం చేయడం చూస్తుంటే వైసీపీ గూండాల బరి తెగింపు ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోంది. హైదరాబాద్ నగరంలో నడి రోడ్డుపై కడప ఎంపీ సంబంధీకుల వీరంగాన్ని తెలంగాణా ప్రజలు కళ్లారా చూశారు. మీడియాపై చేసిన దాడి వైసీపీలో నెలకొన్న ఆందోళనను, అసహనాన్ని సూచిస్తోంది. ఈ దాడికి పాల్పడినవారిపైనా, పురిగొల్పినవారిపైనా తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని తెలంగాణ పోలీసులను కోరుతున్నాను. ఏపీ ముఖ్యమంత్రి సైతం మీడియాకు రంగులు పూసి మాట్లాడుతున్నారు. బాబాయి హత్య కేసుకు సంబంధించి, వైసీపీ ప్రభుత్వ విధానాలపై ఏబీఎన్, ఆంధ్రజ్యోతి రాస్తున్న కథనాలు వైసీపీకి కంటగింపుగా మారాయి. ఈ క్రమంలోనే భౌతిక దాడులకు తెగబడుతున్నారు. ఈనాడు, ఈటీవీ యాజమాన్యంపై మార్గదర్శి పేరుతో వేధింపులకు పాల్పడుతోంది వైసీపీ ప్రభుత్వం. దాడులు, వేధింపులతో మీడియాను కట్టడి చేయాలని చూడటం ప్రమాదకరం. ప్రజాస్వామ్యవాదులు ఈ చర్యలను ఖండించాలి అని శ్రీ నాదెండ్ల మనోహర్ కోరారు.

అబద్ధాలు చేసే మోసాలని ప్రజలు నమ్మే స్థితిలో లేరు 5

కోవూరు ప్రసన్న చేసిన అక్రమాలన్ని బయటపెడతాం 7

సీఎం ఇంటికి కూతవేటు దూరంలో అక్రమ ఇసుక దందా 7

బటన్ నొక్కుడు సీఎం జగన్ కు జైలు కాపురం తప్పదు 8

## క్రియాశీలక సభ్యుడి కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కు

*** మృతుడి కుటుంబానికి ధైర్యం చెప్పిన శ్రీ నాదెండ్ల మనోహర్**

మంగళగిరి నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు శ్రీ అన్నపరెడ్డి నాగశివయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం మధ్యాహ్నం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో శ్రీ నాగశివయ్య కుటుంబాన్ని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పరామర్శించారు. మృతికి గల కారణాలపై ఆరా తీశారు. అతని భార్య శ్రీమతి పావనికి ధైర్యం చెప్పారు. పార్టీ తరపున శ్రీ పవన్ కళ్యాణ్ గారు పంపిన రూ. 5 లక్షల బీమా చెక్కును ఆమెకు అందచేశారు. పార్టీ తరపున అన్ని విధాలా ఆ కుటుంబానికి భవిష్యత్తులోనూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

*** ముగ్గురు క్రియాశీలక సభ్యులకు మెడిక్లెయిమ్ చెక్కులు**

అనంతరం ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందిన మరో ముగ్గురు క్రియాశీలక సభ్యులకు మెడిక్లెయిమ్ చెక్కులు శ్రీ మనోహర్ గారు అందచేశారు. తాడికొండ నియోజకవర్గం కొర్రపాడుకు చెందిన శ్రీ హరిగోపాల్ కు రూ. 50 వేలు, గుంటూరు పట్టణానికి చెందిన శ్రీ దాసరి హరికృష్ణ బాబుకు రూ. 50 వేలు, రేపల్లె నియోజకవర్గం పెనుమూడి గ్రామానికి చెందిన శ్రీ అళ్ల నాగ



శ్రీధర్ కు రూ. 25 వేల చెక్కులు ఇచ్చారు. ముగ్గురి ఆరోగ్యం గురించి ఆరా తీసిన శ్రీ మనోహర్ గారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస రావు, రాష్ట్ర చేనేత వికాస విభాగం ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్, పార్టీ నేతలు శ్రీమతి బడే కోమలి, సామల నాగేశ్వరరావు, వాసా శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీనివాసరావు, మునగపాటి మారుతిరావు, దాసరి శివనాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించడం చేతగాని ప్రభుత్వం పేదల పక్షమా?

**న్యూస్ ( జనస్వరం )** : వైసీపీ పాలకుల అసమర్థ ఆర్థిక నిర్వహణ వల్ల ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయే పరిస్థితులు నెలకొన్నాయని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా వైద్యం చేసే నెట్వర్క్ ఆసుపత్రులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1100 కోట్లు బకాయిపడింది. తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని ఆసుపత్రుల నిర్వాహకులు అనేకమార్లు ప్రభుత్వాన్ని కోరినా సరిగా స్పందించలేదు. అరకొరగా నిధులు ఇచ్చి పేదలకు వైద్యం చేయిస్తున్నాం అని మభ్యపెట్టే ప్రయత్నాలే ప్రభుత్వం వైపు నుంచి ఉన్నాయి. బకాయిలు చెల్లించకపోతే వైద్య సేవలు కొనసాగించలేమని నెట్వర్క్ ఆసుపత్రులు గత నెలలోనే తేల్చి చెప్పినా ప్రభుత్వం స్పందించలేదు. ఇదేనా పేదల పక్షం ఉన్నామని గొప్పలు చెప్పుకొనే వ్యక్తి పాలన. ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోతే ఇక్కట్ల పాలయ్యేది పేదలే అని తెలుసుకోవాలి. ఈ ముఖ్యమంత్రికి నిజంగా పేదలపై ప్రేమ ఉంటే బటన్ నొక్కి నిధులు ఇచ్చి, ఆరోగ్యశ్రీ సేవలు ఆగిపోకుండా చూసేవారు. చిత్తశుద్ధి ఉంటే బటన్ నొక్కి ఆరోగ్యశ్రీకి నిధులు ఇవ్వాలి. ఈ పరిస్థితి ఉత్పన్నం కాబోతుందని జనసేన పార్టీ పలు సందర్భాల్లో ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఆరోగ్యశ్రీకి నిధుల కేటాయింపు సక్రమంగా లేదు, ఆసుపత్రులకు బకాయిలు చెల్లించడం లేదు, ఫలితంగా పేదలు ఇబ్బందిపడతారు అని పదేపదే చెప్పాం. అయినా పాలకుల చెవికెక్కలేదు. ప్రభుత్వ కార్యక్రమాల్లో సైతం ప్రతిపక్షాలను విమర్శిస్తూ కాలం వెళ్ళ బుచ్చుతూ అదే పాలన అనుకొనే ముఖ్యమంత్రి ముందుగా ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని శ్రీ నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు.

## ఎడిటోరియల్

# ప్రగతి కల్ల... సంక్షేమం డొల్ల

* బడ్జెట్‌లో ఘనంగా కేటాయింపులు
* అరకొర ఖర్చుతో కాలక్షేపం
* అణగారిపోతున్న సంక్షేమం
* ప్రాధమ్యాలు పట్టని ప్రభుత్వం
* నాలుగేళ్లుగా వైకాపా తీరిదే




అరచేతిలో తేనె చూపించి మోచేతులు నాకమంటే ఎలా ఉంటుంది? సరిగ్గా అలాగే ఉంది వైకాపా ప్రభుత్వం తీరు. నాలుగేళ్లుగా బడ్జెట్‌లో కేటాయింపులు చూస్తే ఘనంగానే ఉంటాయి. వాటిపై ప్రభుత్వ ప్రచారం అంతకంటే ఘనంగా ఉంటుంది. ముఖ్యమంత్రి, మంత్రుల దగ్గర నుంచి స్థానిక నాయకుల వరకు ప్రజల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం ఎంత శ్రద్ధ చూపిస్తోందో బడ్జెట్‌లో ప్రతిపాదించిన భారీ కేటాయింపులను ఉటంకిస్తూ ఊదరగొడతారు. తీరా ఏడాది చివర్లో వాస్తవంగా ఎన్నినిధులు ఖర్చు చేశారోనని పరిశీలిస్తే, అప్పుడు తేలుతుంది అసలు వ్యవహారం. చాలా రంగాల కేటాయింపులలో సగానికన్నా తక్కువగానే నిధుల ఖర్చు కనిపిస్తుంది. అంటే ఆ మేరకు ఆయా శాఖల పరిధిలో అనుకున్న సంక్షేమమేదీ జరగలేదని బోధపడుతుంది. నాలుగేళ్ళుగా ఇదే తంతు. వైకాపా ప్రభుత్వం నాలుగేళ్లుగా ఏటా ఘనంగా సమర్పిస్తున్న బడ్జెట్ లను పరిశీలించి చూసినప్పుడు ప్రజా ప్రయోజనాలను ప్రభావితం చేసే 12 శాఖలకు కేటాయించిన నిధులలో సగం కూడా ఖర్చు చేయలేదనే విషయం తేటతెల్లమవుతోంది. ఉదాహరణకు సంక్షేమ రంగం విషయంలో కేటాయించిన నిధులను చూస్తే వీటిలో కేవలం 38.74 శాతమే ఖర్చు చేసిందంటే వైకాపా చిత్తశుద్ధి ఎలాంటిదో వేరే చెప్పక్కరలేదు. ఇక గృహనిర్మాణ రంగం అయితే పరిస్థితి మరీ ఘోరమే. ఎందుకంటే ఈ రంగానికి కేటాయించిన నిధుల్లో కేవలం 24 శాతమే ఖర్చు చేశారు. వేలాది కోట్లను కేటాయించి ప్రచారం చేసుకోవడం తప్ప, వాస్తవంగా ఒరుగుతున్నది నామమాత్రమేననే విషయం ఇట్టే అర్థమవుతుంది.

* నాలుగేళ్ల నిర్వాకం...

జగన్ ప్రభుత్వం బడ్జెట్ల తతంగాన్ని లోతుగా విశ్లేషించినప్పుడు 2019-20 నుంచి 2022-23 వరకు 16 ప్రధాన రంగాలకు సంబంధించిన ప్రతిపాదనలకు, వాస్తవం వ్యయాలకు ఎక్కడా పొంతన కనిపించదు. వీటిలో 12 రంగాలకైతే చేసిన ప్రతిపాదనల్లో సగం కూడా ఖర్చుపెట్టలేదు. పేదలకు ఉపయోగపడే గృహ నిర్మాణంలో కేవలం నాలుగో వంతు మాత్రమే ఖర్చు చేశారు. అలాగే రైతులకు, రాష్ట్ర ఆర్థిక వికాసానికి తోడ్పడే సాగునీటి పారుదల రంగానికి సంబంధించి కేవలం 31 శాతమే వ్యయం చేశారు. ఇక పింఛన్లు, స్కాలర్‌షిప్పులు, సామాజిక భద్రత, కార్పొరేషన్ల ద్వారా అందించే సాయం, కార్మిక, ఉద్యోగ సంక్షేమాలకు సంబంధించి కేవలం 39.32 శాతమే విదిల్చారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు మొత్తం రూ75,486 కోట్లు కేటాయించి, తమది రైతు ప్రభుత్వమంటూ గప్పాలు కొట్టుకోవడం నాలుగేళ్లుగా చూస్తూనే ఉన్నాం. అయితే వాస్తవంగా ఈ రంగాల్లో ఖర్చు చేసినదెంతో తరచి చూసినప్పుడు కేవలం రూ. 30,486 కోట్లు మాత్రమే. పల్లెల అభివృద్ధికి దోహదపడే గ్రామీణాభివృద్ధి శాఖలో కూడా ఇదే తంతు. ఆర్భాటంగా రూ. 95,304 కోట్లు కేటాయించినా, ఇందులో రూ. 40,062 కోట్ల నిధులు మాత్రమే ఖర్చు చేశారు. ఇది కేవలం 42.04 శాతమే. ఈ అరకొర వ్యయంతో గ్రామసీమలు ఎలా ప్రగతి సాధిస్తాయనేది ప్రశ్నార్థకమే. అందుకనే పల్లెటూళ్లు అనేక సమస్యలతో సతమతమవుతున్నాయని వేరే చెప్పక్కరలేదు. అలాగే సంక్షేమ శాఖలకు సంబంధించి రూ. 1,80,864 కోట్లు కేటాయించి, రూ. 70,072 కోట్లు మాత్రమే విదిలించింది.

ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజలకు ప్రయోజనం కల్పించేవి, మౌలిక వసతుల అభివృద్ధికి దోహద పడేవి అయిన ఏ రంగాన్ని తీసుకున్నా కేటాయింపుల్లో సగం కన్నా తక్కువ నిధులనే ఖర్చు చేస్తున్న వాస్తవం వెక్కిరిస్తుంది.

* తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య రంగాలకు కేటాయించిన నిధులలో 43.12 శాతమే ఖర్చు చేశారు. అందుకనే రాష్ట్రంలోని గ్రామాలలో పారిశుద్ధ్యం కునారిల్లుతోంది. తాగునీటి సమస్యలు కూడా వేధిస్తున్నాయి.

* సామాజిక భద్రత, సంక్షేమ రంగాల కేసి దృష్టి సారిస్తే కేవలం 46.41 శాతం నిధులే ఖర్చు చేశారు.

* పరిశ్రమలు, ఖనిజాల విషయానికి వస్తే కేవలం 38.81 శాతం నిధులే ఖర్చయ్యాయి. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోవడానికి, ఉన్నవి తరలి పోతుండడానికి ఇదే కారణమని వేరే చెప్పక్కరలేదు. మౌలిక వసతులు కల్పించకుండా ఎంత పెద్ద కంపెనీలతో ఎన్ని ఒప్పందాలు చేసుకున్నా అవి రావడానికి ఎందుకు ఉత్సాహం చూపిస్తాయి? ఈ అరకొర కేటాయింపులే పరోక్షంగా చదువుకున్న యువత ఉపాధిపై కూడా ప్రభావం చూపిస్తోంది.

* రవాణా రంగానికి నాలుగేళ్లలో ఏకంగా రూ. 42,555.62 కోట్లు కేటాయించారు. మరి ఖర్చు చేసిందెంతో తెలుసా? కేవలం రూ. 19, 721.61 కోట్లే. ఇది 46.34 శాతమే. ఇక రవాణా సదుపాయాలు మెరగవ్వాలంటే ఎలా అవుతాయి?

* గోదావరి, కృష్ణా లాంటి నదులు, ఉపనదులు ప్రవహిస్తున్న రాష్ట్రంలో సాగునీటి పారుదల రంగానికి ఉన్న ప్రాముఖ్యత వేరే చెప్పక్కరలేదు. అలాగే వరద నివారణ కూడా అత్యంత కీలకమైనది. ఈ రంగాలకు సంబంధించి నాలుగేళ్లలో రూ. 61,573.02 కోట్లు కేటాయించారు. కానీ ఇందులో రూ.19,199.31 కోట్లు, అంటే 31.18 శాతం నిధులే వాస్తవంగా ఖర్చు చేశారు. పూర్తి నిధులు వెచ్చించి ఉంటే రాష్ట్రంలో సాగునీటి పారుదల మెరుగయ్యేది. అలాగే తీర ప్రాంతాల ప్రజల వరద సమస్యలు కూడా తీరేవి.

* కార్మికులు, ఉద్యోగుల పట్ల కూడా జగన్ ప్రభుత్వానిది కపట ప్రేమేనని బడ్జెట్లే చెబుతున్నాయి. వీరి సంక్షేమానికి నాలుగేళ్ల బడ్జెట్లలో రూ. 4,830.4 కోట్లు కేటాయించి కల్లబొల్లి ప్రచారాలెన్నో చేశారు. కానీ వాస్తవానికి వీటిలో రూ.1608.14 కోట్లే వెచ్చించారు. ఇది కేవలం 33.29 శాతమే.

* గ్రామాభివృద్ధే కాదు, పట్టణాల అభివృద్ధిపై కూడా వైకాపా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ఈ రంగానికి నాలుగేళ్లుగా రూ. 38,642.28 కోట్లు కేటాయించగా, రూ. 17,099.23 కోట్లు అంటే 44.25 శాతమే ఖర్చు చేశారు.

*ఇక ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన వైద్య రంగం ప్రాధాన్యత ఎంతో ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. కానీ వైకాపా ప్రభుత్వం ఈ రంగానికి కేటాయించిన నిధుల్లో కేవలం 56.74 శాతం నిధులే వెచ్చించింది. నాలుగేళ్లలో కేటాయించింది రూ. 53,621.75 కోట్లు కాగా, ఖర్చు చేసింది రూ. 30,422.52 కోట్లే. ఈ లెక్కన వైద్య సదుపాయాలు ఎలా మెరుగవుతాయనేది సమాధానం దొరకని ప్రశ్నే.

ఇలా ఏ రంగాన్ని తీసుకున్నా భారీ కేటాయింపులు, అరకొర ఖర్చులతో జగన్ ప్రభుత్వం కాలక్షేపం చేస్తోంది. ప్రతిసారీ బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు పెద్ద పెద్ద అంకెలు చూపిస్తూ ప్రచారం చేసుకోవడం, ఆయా నిధులను ఖర్చు చేయాల్సి వచ్చేసరికి కొర్రీలతో అరకొరగా విదిల్చడం జగన్ ప్రభుత్వానికి అలవాటైపోయింది.

- అస్త్ర ఆప్ ( జనసేన )

# మూలిగే లారీపై త్రైమాసిక పన్ను మోత

కుదేలైన రంగాలను గాడిలో పెట్టాల్సిన వైసీపీ ప్రభుత్వం దానికి విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటోంది. కరోనా దెబ్బకు పూర్తిగా నష్టపోయిన రవాణా రంగంపై కక్ష కట్టినట్లుగా పన్నులను బాదుతోంది. ఫలితంగా లారీ యజమానులు వ్యాపారాలు చేయలేమంటూ బెంబేలెత్తుతున్నారు. రకరకాల పన్నులను రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారం వాయిస్తోందని వారు వాపోతున్నారు. తాజాగా త్రైమాసిక పన్నును భారీగా పెంచుతూ జారీ చేసిన జీవోతో లారీ యజమానులు సమ్మె చేస్తామని హెచ్చరిస్తున్నారు.

• త్రైమాసిక పన్ను 25 – 35 శాతం పెంచుతున్నట్లు ప్రభుత్వం జీవోలో పేర్కొంది. దీని ద్వారా ఏటా రూ.250 కోట్ల అదనపు బాదుడు వాహనదారులకు తప్పదు. ప్రతి ఏడాది రవాణా శాఖ నుంచి రూ. 4294 కోట్ల ఆదాయం వస్తోంది. దీనిలో త్రైమాసిక పన్నుల రూపంలో రూ.973 కోట్లు వచ్చేది. ఇప్పుడు భారీగా త్రైమాసిక పన్నులు పెంచడంతో ఈ ఆదాయం మరింత పెరగనుంది.

• ప్రతి త్రైమాసికానికి ఆరు టైర్ల లారీపై రూ.850, పది టైర్ల లారీపై రూ.1810, పన్నెండు టైర్ల లారీపై రూ.2390, పద్నాలుగు టైర్ల లారీపై 2950, పదహారు టైర్ల లారీపై 3610 చొప్పున అదనపు భారం పడింది.

• ట్రావెల్ బస్సులపై ఇప్పటి వరకు ప్రతి సీటు, బెర్తుకు రూ.3635 ఉండేది. దీనిని ప్రతి త్రైమాసికానికి రూ.4 వేలు చేశారు. ప్రతి బస్సులో 35 సీట్లు ఉంటాయనుకుంటే త్రైమాసికానికి రూ.1.28 లక్షలు కట్టేవారు. ఇప్పుడు అది రూ.1.40 లక్షలు అయింది.

• త్రైమాసిక పన్ను పెంపుతో హరిత పన్ను భారీగా పెరగనుంది. గతంలో హరిత పన్నును రూ.200 వేసేవారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక 7-10 సంవత్సరాల వాహనాలకు త్రైమాసిక పన్ను విలువలో సగం, 10-12 సంవత్సరాల వాహనాలకు త్రైమాసిక పన్ను మొత్తం, 12 ఏళ్ల పైబడిన వాహనాలకు రెండు త్రైమాసికాల పన్ను వేశారు. తాజాగా త్రైమాసిక పన్ను పెంపుతో హరిత పన్ను కూడా భారీగా పెరగనుంది. 17 ఏళ్ల తర్వాత భారీగా పెరిగిన పన్నులతో లారీ యజమానులు, ట్రావెల్స్ నిర్వాహకులు బెంబేలెత్తుతున్నారు. దేశంలో మిగిలిన రాష్ట్రాలలో కన్నా ఆంధ్రప్రదేశ్‌లో డీజిల్ పై రూ. 5 అదనంగా వసూలు చేస్తున్నారు.

• నేషనల్ పర్మిట్ వాహన యజమానులు ఇతర రాష్ట్రాలతో పోటీ పడలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాహనాలకు డబ్బులు కట్టినా కార్డులు ఇవ్వటం లేదు. ఏపీకి చెందిన రవాణా వాహనాలు సెంట్రల్ గవర్నమెంట్ కు చెందిన ఎన్ ఐసీ డేటాబేస్ లో ఉంటేనే ఇతర రాష్ట్రాలలో దానిని చూసి వే బిల్లు ఇస్తాయి. 'వాహన్ పరివాహన్' సైట్ లో ఏపీ లారీల వాహనాల నంబర్లు కనిపించకపోవడంతో ప్రతిసారీ ఉన్నతాధికారుల చుట్టూ పదేపదే తిరగాల్సి వస్తోందని వాహన యజమానులు వాపోతున్నారు.

• తమిళనాడులో గ్రీన్ ట్యాక్స్ రూ.200 కడితే ఆంధ్రప్రదేశ్‌లో రూ. 20 వేలు గ్రీన్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలలో కౌంటర్ సిగ్నేచర్ పర్మిట్లు ఇవ్వటానికి 9 సంవత్సరాలుగా రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టడం లేదు. పొరుగున తమిళనాడులో రిజిస్ట్రేషన్ చేసుకుంటే.. సుమారు 2 లక్షల వరకు మిగులుతుందని వాహన యజమానులు చెబుతున్నారు. డీజిల్ ధరల పెరుగుదల వల్ల ఆంధ్రప్రదేశ్ లోని ఆయిల్‌ను లారీ యజమానులు కొనటం దాదాపు మానేయడంతో డీజిల్ అమ్మకాలు పడిపోయాయి.

• ప్రతి లీటరు డీజిల్‌పై సెస్ విధిస్తున్నారు. సెస్‌తో రోడ్లు వేస్తున్నారంటే అదీ లేదు. రాష్ట్రంలోని రోడ్లపై వాహనాలు వెళ్లాలంటే కమాన్ కట్టలు విరిగిపోయే పరిస్థితి కనిపిస్తోంది. ఒక పక్క కేంద్ర ప్రభుత్వం 16 నుంచి 9 శాతం రోడ్డు ఖర్చును తగ్గించాలని చెబుతున్నా, రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు.

# 33 మందిని మింగిన వైసీపీ ఇసుక దాహానికి ఏడాదిన్నర!

ఇసుక మింగేయాలనే అధికార పార్టీ నాయకుల తాపత్రయం 33 మందిని బలి తీసుకుందంటే అవి వైసీపీ హత్యలు కిందకు రావా..? ప్రాజెక్టు గేట్లను సకాలంలో ఎత్తే అవకాశం ఉన్నా, కావాలని ఆలస్యం చేసి అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయేటట్లు చేసిన వైసీపీ నాయకుల తీరు వికృత చేష్టల్లోకి రాదా..? అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయిన సంఘటనను విదేశీ మీడియా పరిశీలనకు తీసుకుంటే, దేశం పరువు పోతుందని ఏకంగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి చెప్పడం వైసీపీ పాలన వైఫల్యం కాదా..? ఉమ్మడి కడప జిల్లాలోని అన్నమయ్య ప్రాజెక్టు తెగి సంవత్సరంన్నర అయింది. ఇప్పటికీ ప్రాజెక్టు పునర్నిర్మాణం, పునరావాసితులకు న్యాయం చేయడంపై వైసీపీ ప్రభుత్వం దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. కనీసం ప్రాజెక్టు తెగిపోయినపుడు నష్టం వాటిల్లిన ఇళ్లకు, పంటలకు, పశువులకు కూడా పరిహారం సరిగా చెల్లించలేకపోయింది.

• ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన ఉమ్మడి కడప జిల్లాలో వరదలకు తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం దక్కలేదు. 2021 నవంబరు 19న భారీ వర్షాలకు అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయింది. సంఘటన జరిగి ఏడాదిన్నర అయినా నిర్వాసితుల వేదన తీరలేదు. ప్రాజెక్టు తెగిపోయిన తర్వాత తీరిగ్గా ఆయా ప్రాంతాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి ఇచ్చిన ఏ హామీ ఇప్పటి వరకు అమలు కాలేదు. రెండు నెలల్లో ఇళ్లు నిర్మిస్తామని సీఎం ఇచ్చిన మాట నెరవేరలేదు. పునరావాసం ఇళ్లు కొండలు, గుట్టల్లో నిర్మిస్తున్నారు. అక్కడ కనీస వసతులు లేవు. ఇస్తున్న రెండు సెంట్ల జాగాలోనూ ఇప్పటి వరకు ఒక్క ఇంటి నిర్మాణం కూడా వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయింది.

• 2021 నవంబరు 19వ తేదీ ఉదయం 5 గంటల సమయంలో ప్రధాన డ్యాంపై ప్రవాహం ప్రారంభం అయింది. 18వ తేదీ సాయంత్రం 5 గంటలకే పై నుంచి ప్రవాహం చాలా అధికంగా ఉందని, చాలా తక్కువ సమయంలోనే ప్రాజెక్టు నిండిపోవచ్చని అధికారులకు సమాచారం అందింది. అయితే అప్పటికప్పుడు ప్రాజెక్టు గేట్లు ఎత్తితే కిందనే ఇసుక తవ్వుతున్న యంత్రాలకు, అలాగే రీచ్ లో నష్టం వాటిల్లుతుందని, కొందరు వైసీపీ నాయకులు గేట్లు ఎత్తవద్దని ప్రాజెక్టు అధికారులను ఆదేశించడంతోనే గేట్లు సకాలంలో ఎత్తలేదనేది అంతర్గత విచారణలో బయటపడినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ సమయంలో ఏం జరిగిందనేది కేంద్ర పెద్దలు కూడా పలు రకాలుగా విచారణ చేయించి, దీనిలో పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం, వైసీపీ నాయకుల హస్తం ఉన్నట్లు నిర్ధారించుకున్నట్లు సమాచారం.

• డ్యాం కొట్టుకుపోవడానికి దారితీసిన కారణాలను రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేయించిన నివేదికను బయటపెట్టలేదు. ఎవరిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. 2021, నవంబరు 19న అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది. చెయ్యేరు నదికి వచ్చిన భారీ వరదలతో తెల్లవారుతుండగా ప్రాజెక్టు తెగిపోయింది. చెయ్యేరు నదికి అనూహ్యంగా భారీగా వచ్చిన వరదనీరుకు తోడు పైనున్న పింఛా డ్యాం కట్ట తెగిపడటంతో ఒక్కసారిగా అన్నమయ్య ప్రాజెక్టులోకి భారీగా వరద వచ్చి పడింది. మొత్తంగా 28 గ్రామాలు మునిగిపోయాయి. 33 మంది వరదల్లో మృతి చెందారు.

• ప్రాజెక్టు నిర్వహణ విషయంలో ఎన్నో అనుమానాలు, ప్రశ్నలు తలెత్తాయి. ప్రాజెక్టులోని 5వ గేటు సకాలంలో ఎత్తకపోవడానికి గల అసలు కారణం ప్రభుత్వ తీరే అన్నది బయట పడింది. వరద పెరిగిన తర్వాత ఆలస్యంగా స్పందించిన అధికారులు నాలుగు గేట్లు ఎత్తిన తర్వాత 5వ గేటు ఎత్తలేకపోయారు. దానికి గతంలో ఉన్న మరమ్మతులే కారణం అని అధికారులు తేల్చారు. 5వ గేటు మరమ్మతుల కోసం గతంలోనే రూ.4 కోట్లు అవసరం అవుతాయని నివేదించారు. ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం వల్లనే ప్రాజెక్టు గేటు ఎత్తలేకపోయారని తేల్చారు.. ప్రాజెక్టు నాలుగు గేట్లు ఆలస్యంగా ఎత్తడం, 5వ గేటు మొరాయించడంతో నీరు ప్రాజెక్టు మీదుగా ప్రవహించింది. ఇన్ ఫ్లో అధికంగా ఉండటంతో ఇరిగేషన్ అధికారులు ఏం చేయలేక చేతులెత్తేశారు.

• రెండు గంటల్లోనే నిండిపోయే అన్నమయ్య ప్రాజెక్టు డిశ్చార్జి కెపాసిటీ 2.17 లక్షల క్యూసెక్కులు అయితే ఒకేసారి ప్రాజెక్టులోకి 3.20 లక్షల క్యూసెక్కుల నీరు చేరడంతో ప్రవాహాన్ని తట్టుకోలేక అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయింది. 2021 నవంబరు 17 నుంచి భారీగా వర్షాలు వస్తే, 18వ తేదీ ఉదయం నాటికే ప్రాజెక్టుకు 10 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో అందుకుంది. అదే రోజు సాయంత్రం 42 వేల క్యూసెక్కులకు ప్రవాహం పెరిగింది. సాయంత్రం 6 గంటల తరువాత ఫ్లో మరింత పెరిగింది. 3.20 లక్షల క్యూసెక్కుల ఫ్లో కంటే ఎక్కువ వరద




వచ్చింది. ప్రవాహం గంటగంటకూ పెరుగుతున్నా ప్రాజెక్టు గేట్లు ఎందుకు తెరవలేదు..? పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం ఎందుకు చేయలేదు అన్నది ఇప్పటికీ పెద్ద సందేహం.

• ప్రాజెక్టు తెగిపోయే అవకాశం ఉండటంతో అర్ధరాత్రి 2 గంటల వేళ ప్రాజెక్టు లష్కర్ రామయ్య అత్యవసర హారన్ మోగించేందుకు వెళితే అదీ పనిచేయలేదు. దీంతో పక్కనే ఉన్న గ్రామ ప్రజలకు తన సెల్ ఫోన్ లో ఛార్జింగ్ ఉన్నంత వరకు నిరంతరాయంగా ఫోన్లు చేసి అప్రమత్తం చేశాడు. ప్రాజెక్టు అత్యవసర హారన్ ఎందుకు మూగబోయింది..? దీనికి గల కారణాలను వైసీపీ ప్రభుత్వం బయటపెట్టలేదు.

• అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయిన తర్వాత కొన్ని ఊళ్లకు అనూహ్యంగా నష్టం వచ్చింది. 3 పంటలు పండే భూములన్నీ ఇసుక మేటలయ్యాయి. వాటిని ఇప్పటి వరకు మళ్లీ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవు. 2 వేల ఎకరాల్లో ఇప్పటికీ ఇసుక మేటలు స్పష్టంగా దర్శనమిస్తున్నాయి. ఏటికి ఆనుకొని ఉన్న భూములు కావడంతో కరకట్టలు బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టినా మాకు వ్యవసాయం చేసుకునేందుకు అనువైన వాతావరణం ఉంటుందని వరద బాధితులు చెబుతున్నా, వాటికి సంబంధించిన నిధులు మాత్రం విడుదల కావడం లేదు. కరకట్టలను మళ్లీ ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో ఆ ప్రాంతంలో వ్యవసాయం అడవి కాచిన వెన్నెల అయిపోయింది.

•తాగునీటికి కటకట

• 2.38 టీఎంసీల నిల్వ సామర్థ్యం ఉన్న అన్నమయ్య ప్రాజెక్టు బహుదా, పింఛా, మాండవ్య నదుల సంగమం అనంతరం చెయ్యేరు నదిపై ఉంటుంది. ఈ నది మీదనే ప్రాజెక్టు నిర్మించారు. రాజంపేట మున్సిపాలిటీ సహా 18 గ్రామాలకు తాగునీరు, 22,500 ఎకరాలకు సాగునీరు అందించే అన్నమయ్య ప్రాజెక్టు బందనగడ్డ గ్రామంలో 2001లో నిర్మాణం పూర్తి చేసుకుంది. ఖరీఫ్ లో 13 వేల ఎకరాలకు, రబీలో 6,500 ఎకరాలకు, 3 వేల ఎకరాల స్థిర ఆయకట్టుకు ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందుతోంది. అప్పట్లో రూ.60.44 కోట్లతో ప్రాజెక్టు నిర్మించారు. ప్రాజెక్టు తెగిపోయిన అనంతరం తాగునీటి, సాగునీటి సమస్యకు శాశ్వత ప్రత్యామ్నాయం వెతకలేకపోయారు. ఇప్పటికీ రాజంపేటతో పాటు ఇతర గ్రామాలన్నీ తాగునీటి కటకటలోనే ఉండిపోయాయి.



"అన్నమయ్య డ్యాంకు ప్రమాదం జరిగి 18 నెలలు గడుస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం"-శ్రీపవన్‌కళ్యాణ్

## నా లేఖ స్వరం


ఒక రాష్ట్ర పురోగతిని, అభివృద్ధిని అంచనా వేసే విషయాల్లో ముఖ్యమైనవి పేదరికం, యువత మొదలైనవి. అత్యధిక సంఖ్యలో యువత ఉన్న రాష్ట్రాల్లో వారి ఆర్థిక పురోగతి మీద ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరోక్షంగా ఆధార పడి ఉంటుంది. కానీ దీనికి నిరుద్యోగం పెద్ద అడ్డంకి. నిరుద్యోగం అనేది నైపుణ్యం మరియు ప్రతిభావంతులైన వ్యక్తులు ఉద్యోగం చేయాలనుకున్నా అవకాశాలు లేని పరిస్థితి. కానీ అనేక కారణాల వల్ల సరైన ఉద్యోగం దొరకడం లేదు. నిరుద్యోగం అంటే ఏమిటో ఇప్పుడు మనకు తెలుసు కానీ నిరుద్యోగం అంటే వ్యక్తికి ఉద్యోగం లేదని మాత్రమే కాదు, నిరుద్యోగం వారి నైపుణ్యానికి సరిపడ హోదాలో కాకుండా తక్కువ హోదాలో పని చేసే వాళ్లని కూడా నిరుద్యోగులుగానే చూడాలి. వివిధ రకాల నిరుద్యోగులలో శాశ్వత ఉద్యోగం లేకపోవడం, కాలానుగుణ నిరుద్యోగం, సాంకేతిక నిరుద్యోగం, నిర్మాణాత్మక నిరుద్యోగం లాంటివి ఉన్నాయి. అంతేకాకుండా, కొన్ని ఇతర నిరుద్యోగాలు: దీర్ఘకాలిక నిరుద్యోగం మరియు సాధారణ నిరుద్యోగం అన్నింటికంటే మించి, అభివృద్ధిలో వెనకబడిన రాష్ట్రాల్లో ఎక్కువ మంది నిరుద్యోగులుగా ఉండటానికి చాలా కారణాలు ఉన్నాయి. వీటిలో కొన్ని జనాభా పెరుగుదల, కుంటుపడిన ఆర్థికాభివృద్ధి, కాలానుగుణ వృత్తి, కుటీర పరిశ్రమల పతనం. పలు రాష్ట్రాల్లో నిరుద్యోగానికి ఇవి ప్రధాన కారణాలు. దానికి తోడు ప్రభుత్వం దీనిని కఠినంగా పరిగణించి శాశ్వత పరిష్కారం వెతకకుండా, దీనిని కూడా ఒక ఎన్నికల పరికరంలానే భావించడం. ఇవన్నీ ఇలాగే కొనసాగితే నిరుద్యోగం ప్రధాన సమస్యగా మారుతుంది. ఇది కాకుండా, పేదరికం పెరుగుదల, నేరాల సంఖ్య పెరుగుదల, శ్రమ దోపిడీ, రాజకీయ అస్థిరత, మానసిక ఆరోగ్యం మరియు నైపుణ్యాల నష్టం వంటి ఆర్థిక వ్యవస్థలో కొన్ని విషయాలు నిరుద్యోగానికి ఆజ్యం పోస్తాయి.

ఇక మన రాష్ట్ర పరిస్థితికి వస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ రెండేళ్ల నుంచి చర్చనీయాంశంగానే ఉంది. పరిస్థితి తాజాగా అదుపు తప్పిపోయిందన్న అభిప్రాయం ఆర్థిక శాఖ అధికారుల్లోనూ బలంగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లోనే బడ్జెట్ అంచనాలకు మించి ఆర్థిక లోటు ఏకంగా 662 శాతం అధికంగా నమోదైంది. అది అసాధారణం. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవస్థ కుప్పకూలడం మినహా ఎలాంటి పరిస్థితుల్లోనూ మళ్లీ నిలబెట్టే అవకాశం ఉండదని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇదిలా ఉంటే, మూలిగే నక్క మీద తాటికాయ పడినట్టు రాష్ట్ర ప్రభుత్వ ఏక పక్ష ధోరణి నిర్ణయాలతో రాష్ట్రానికి ఏ పరిశ్రమలు రావడానికి మొగ్గు చూపట్లేదు.75% లోకల్ యువతకు ఉద్యోగం లాంటి నిర్ణయాలు మంచివే అయినా పరిశ్రమలు వాటిని స్వీకరించే పరిస్థితులు లేవు. పరిశ్రమలు రాకపోగా, ఏటా 6 వేల పోలీసు ఉద్యోగాలు, పాతిక వేల టీచర్ పోస్టులు ఇస్తాను అంటూ పాద యాత్రలో చెప్పిన ముఖ్యమంత్రి దాని ఊసే ఎత్తడంలేదు.. మెగా డి.ఎస్సీ లేదు, పోలీసు ఉద్యోగాల భర్తీ లేదు. గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాల నోటిఫికేషన్లు రావడం లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరం "పండగకి కొత్త అల్లుడు" అన్న చందంలో భారీగా ప్రచారంలో చేసుకుని ఇచ్చిన ఉద్యోగాలు ఇప్పుడు అందరూ మెల్లగా విరమణ చేస్తున్నారు.

గత ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్ర నిరుద్యోగం 20% గా నమోదు కాగా, ఈ సచివాలయాలు లాంటి ఉద్యోగాలతో వాటిని ఉద్యోగం అని చెప్పి దాన్ని 3% కి తీసుకొచ్చారు. కానీ అదే ముఖ్యమంత్రి జీతాలు పెంచమంటే అవి ఉద్యోగాలు కాదు సేవ, మీకిచ్చేది జీతం కాదు – సేవాభృతి అనడం అతిశయోక్తి. దీని ప్రకారం మన రాష్ట్ర నిరుద్యోగ రేటు ఇంకా ఆ 20% అనే చెప్పొచ్చు. పరిపాలనలోకి వచ్చిన రెండేళ్ల తరవాత 10 వేల ఉద్యోగాలతో క్యాలెండర్ వేశారు. అవి ఇప్పటికీ భర్తీ కాలేదు. నిరాశ నిస్పృహలతో నిరుద్యోగ యువత ఆందోళన చెందుతున్నారు. అధికారంలోకి వచ్చేందుకు హామీలు ఇచ్చారు. ఇప్పుడు వాటిని నెరవేర్చడం మరచిపోయారు. తమకు ఉద్యోగాలు ఏవి అంటూ కలెక్టరేట్ల దగ్గరకు వెళ్లి యువత అడిగితే లాఠీ ఛార్జీలు చేయించి అరెస్టులు చేయిస్తున్నారు. రాష్ట్రంలో మొత్తంగా సుమారు 30 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. చివరి సారిగా ఇచ్చిన జాబ్ క్యాలెండర్ ప్రకారం మొత్తం భర్తీ చెయ్యాల్సిన ఉద్యోగాలు 2లక్షల పై చిలుకు కాగా అందులో పేరుకి సుమారుగా 1000 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇదే కాకుండా రిటైర్మెంట్ 62 ఏళ్ళకి పెంచి యువత ఆశలని మట్టి పాలు చేశారు. ఇది ఇలాగే సాగితే దొంగతనాలు, నేరాలు పెరిగే అవకాశం చాలా ఉంటుంది అని గణాంకాలు చెప్తున్నాయి.

# మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని కెనడా జనసేన టీమ్ ఆధ్వర్యంలో కీర్తనతో జూమ్ సమావేశం

**న్యూస్ ( జనస్వరం )** : మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని కెనడా జనసేన టీమ్ ఆధ్వర్యంలో ఆదివారం కెనడా జనసేన జూమ్ సమావేశం జనసేన పార్టీ అధికార ప్రతినిధి కీర్తనతో నిర్వహించడం జరిగింది. కెనడా జనసేన టీమ్ మాతృ దినోత్సవ సందర్భంగా అమ్మ యొక్క గొప్పదనాన్ని స్మరించుకుంటూ సమావేశాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనసేన పార్టీ అధికార ప్రతినిధి కీర్తన, యూకే నుండి జనసేన ఎన్నారై వీరమహిళ మరియు శతఘ్ని న్యూస్ డైరెక్టర్ పద్మజ రామిశెట్టి మరియు ఆస్ట్రేలియా నుండి జనసేన వీరమహిళ హేమానాయుడులను సమావేశానికి పరిచయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కీర్తన మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్ళాలని తద్వారా పార్టీని బలోపేతం చేయాలని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకునే నిర్ణయాలను కార్యకర్తలు తూచ తప్పకుండా అనుసరించాలని కోరారు. ఆయన తీసుకునే ప్రతీ నిర్ణయం చాలా ఆలోచించి తీసుకుంటారని కనుక మనం ఆయన నిర్ణయాన్ని గౌరవించి ఆ నిర్ణయాన్ని బలపరిచి జనసేనానికి అండగా నిలవాలని అన్నారు. అనంతరం యూకే జనసేన ఎన్నారై వీరమహిళ మరియు శతఘ్ని న్యూస్ డైరెక్టర్ పద్మజ రామిశెట్టి మాట్లాడుతూ జనసేనలో మహిళలకి ఇచ్చే గౌరవాన్ని గురించి ఒకసారి గుర్తు చేసారు. జనసేనలో మహిళలను చాలా బాగా గౌరవిస్తారని ఆ సంప్రదాయాన్ని అధినేత పవన్ కళ్యాణ్ కార్యకర్తలకు అలవాటు చేసారని తెలిపారు. అనంతరం ఆస్ట్రేలియా జనసేన వీరమహిళ హేమానాయుడు మాట్లాడుతూ పార్టీని ఎలా అభివృద్ధి చేయాలి అని ఆస్ట్రేలియా టీమ్ ఎప్పటికపుడు సమావేశాలు




నిర్వహిస్తుంటామని అన్నారు. ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వం మరియు ప్రజా శ్రేయస్సు కొరకు ఆయన పడే తపనను చూసి ఆకర్షితురాలినై పార్టీ కోసం పనిచేస్తున్నానని తెలిపారు. అనంతరం కీర్తన మాట్లాడుతూ ఎన్నారైలు పార్టీకి చేస్తున్న సేవలు అభినందనీయమని, ఏ సమయంలో ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందించి సహాయం చేస్తారని, ఈసారి ఖచ్చితంగా చిత్తూరులో జనసేన జెండా ఎగురేస్తామని అన్నారు. స్వచ్ఛత లేని మద్యం ద్వారా ప్రజల ఆరోగ్యం పాడవడడానికి కారణమవడం, యువతకు జాబులు క్రియేట్ చేయడంలో విఫలమవడం ఈ విధంగా వైసీపి వైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళ్ళడం ద్వారా ప్రజలను ఎడ్యుకేట్ చేయాలని అన్నారు. ఈ సమావేశానికి సాయిప్రియ దాసం అధ్యక్షత వహించగా, స్వాగతోపన్యాసం కళ్యాణ్ గుర్రం చేశారు. ఈ సమావేశంలో కెనడా జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో మృతి చెందిన జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**టెక్కలి ( జనస్వరం )** : సంతబొమ్మాలి మండలం సీతానగరం గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన బచ్చల రామారావు కుటుంబానికి జనసేన నాయకులు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఆముదాలవలస ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు, టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ కణితి కిరణ్ కుమార్, జనసేన నాయకులు, సీతానగరం యూత్ అసోసియేషన్స్ సమక్షంలో ఆర్థిక సహాయాన్ని 60,000 రూ. అందజేయడం జరిగింది. భవిష్యత్తులో ఈ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సహాయ కార్యక్రమంలో జనసేన నాయకులు లింగూడు కుమారస్వామి, పేడాడ త్రివేణి రావు, బుద్ద గవరయ్య, ఆబోతు వెంకటరమణ, గద్దయ్ భాస్కరరావు, లింగుడు భీమారావు, ఇలపండ రమేష్, కొత్తూరు హరి, ధర్మ, కిరణ్, యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లింగూడు గిరి వర్మ, వైస్ ప్రెసిడెంట్ వాడరేవు సింహాచలం పాల్గొన్నారు.

# ఉంగుటూరులో మొబైల్ మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



**ఉంగుటూరు ( జనస్వరం )** : వేసవిలో ప్రజల ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి లక్ష్మీనారాయణ ఫౌండేషన్ చైర్మన్ ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు బుధవారం మొబైల్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో బస్టాండ్లో నిల్చున్న ప్రయాణికుల వద్దకు మొబైల్ ద్వారా వచ్చి మజ్జిగ అందజేస్తున్నారు. బుధవారం నారాయణపురంలో ప్రారంభమై కైకరం పూళ్ళ కురెళ్లగూడెం భీమడోలు మార్కెట్లో పాదచారులకు ప్రయాణికులకు మజ్జిగ అందచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రత్తి మదన్ పాల్గొన్నారు.

# కలసి కట్టుగా జనసేనపార్టీ బలోపేతం కోసం కృషి చేద్దాం : ఏపీ శివయ్య

**చిత్తూరు ( జనస్వరం )** : అధినేత నిర్ణయమే శిరోధార్యం జనసేన పార్టీ చిత్తూరు ఉమ్మడి జిల్లాల కార్యదర్శి ఏపీ శివయ్య మన పార్టీ స్థితిగతులను అనుసరించి ఏ వ్యూహం పాటించాలో అధినేతకే వదిలేద్దాం. పార్టీ సేవకు కార్యక్రమ కార్యకలాపాల నిర్వహణ సమర్థించడం మాత్రమే కార్యకర్తల విధిగా భావిద్దామని జనసేన పార్టీ చిత్తూరు ఉమ్మడి జిల్లాల కార్యదర్శి ఏపీ శివయ్య పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో పార్టీ పటిష్టత కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా చిత్తూరు జిల్లా పూతల పోటీ నియోజవర్గం తవణంపల్లి పార్టీ కార్యాలయంలో క్రియాశీలక సమావేశం జరిగింది. పార్టీ మండల అధ్యక్షులు గారైన రాజశేఖర్ అలియాస్ శివ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివిధ ప్రాంతాలలో పార్టీ జెండా ఆవిష్కరణలు తటస్థంగా ఉన్న నేతలను పార్టీలకు ఆహ్వానించడం వర్గ విభేదాలు లేకుండా ఐక్యమత్యంగా




పార్టీ కార్యక్రమాలు నిర్వహణ అధినేత వ్యూహాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అనుగుణంగా జన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ దక్షిణ నియోజకవర్గంలో పవనన్న ప్రజాబాట కార్యక్రమం



**విశాఖపట్నం ( జనస్వరం )** : విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ కార్పొరేటర్, డాక్టర్ శ్రీ కందుల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 44వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా దక్షిణ నియోజకవర్గం 32 వ వార్డులో పలు ప్రాంతాలు 32 వార్డ్ అధ్యక్షులు తెలుగు అర్జున్ తెలుగు లక్ష్మి ఇతర జనసైనికులు వీర మహిళలు పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజలు అందరూ పవన్ కళ్యాణ్ వైపే ఉన్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ మెజారిటీ సీట్లు సాధించడం ఖాయమని స్పష్టం చేసారు. దక్షిణ నియోజకవర్గంలో జనసేనపార్టీ మరింతగా బలోపేతం అవుతుందని అన్నారు. ప్రజల పక్షాన జనసేన పార్టీ పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# వైసీపీ మంత్రులు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించిన చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం ( జనస్వరం )** : జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తన స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియా ముఖంగా మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై వైసీపీ మంత్రి పెద్దిరెడ్డి



రామచంద్రారెడ్డి విమర్శలు చేసే ముందు మీ ఎమ్మెల్యేలు గ్రామాలలోకి వెళ్తుంటే మీ ముందరే ప్రజలు మీ ఎమ్మెల్యేలను చెప్పులతో వేస్తున్నారు. ముందు అవి సరిదిద్దుకొని తర్వాత పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయమన్నారు. అలాగే పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్, అంబటి రాంబాబు నోర్లు అదుపులో పెట్టుకోకపోతే మీరంతా ప్రజల్లో కూడా తిరగలేరని హెచ్చరించారు. ఈ దుష్ట దుర్మార్గమైన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రాష్ట్రంలో కలిసి వచ్చే అన్ని పార్టీలను కలుపుకుపోతామని ఈ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత ఓటును చీలనివ్వకుండా పవన్ కళ్యాణ్ గారు ఏకైక నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు.

# బ్రెయిన్ మారో ఫెయిల్యూర్ తో బాధపడుతున్న చల్లా లితిషకు ఆర్థిక సాయం

**ఆముదాలవలస ( జనస్వరం )** : జనసేన నాయకులు బూర్జ మండలం, సింగన్న పాలెం గ్రామానికి చెందిన చల్లా లితిష బ్రెయిన్ మారో ఫెయిల్యూర్ తో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న కొత్తకోట నాగేంద్ర(బుర్జ మండల అధ్యక్షులు) ఆధ్వర్యంలో కొల్ల జయరామ్, ఎంపిటిసి విక్రమ్, తులగాపు మౌళి, కిల్లానా నరేష్, తులగాపు తిరుపతి రావు, గేదెల వాసు, మహేష్ మరియు జనసైనికులు, ఊరు పెద్దలు, యువత సహకారంతో తమవంతు సహాయంగా రూ 20000/ ఆపరేషన్ నిమిత్తం ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ పార్టీ పరంగా మరింత సహాయం చేయడానికి కృషి చేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# పశ్చిమ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలుస్తా : పోతిన మహేష్

విజయవాడ ( జనస్వరం ) : పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం 30వ రోజు కార్యక్రమం 53వ డివిజన్ అధ్యక్షులు పొట్నూరి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో రాయల్ హోటల్ వద్దనుండి ప్రారంభించి 53వ డివిజన్ లోని పలు ప్రాంతాలలో పర్యటించడం జరిగింది. పోతిన మహేష్ మాట్లాడుతూ ఇంటింటికి రాబోయే జనసేన ప్రభుత్వ కార్యక్రమంలో ఈరోజు 53వ డివిజన్లో లోని డ్రైన్ స్ట్రీట్ పరిసర ప్రాంతాల్లో పర్యటించడం జరిగిందని ముఖ్యంగా ఈ ప్రాంతంలో డ్రైన్ నిర్మాణం పనులు పూర్తిస్థాయిలో చేపట్టడం లేదని, గతంలో ఆ డ్రైన్లో పడి ఒకరు చనిపోయారని, డ్రైన్ పనులు జరగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, స్థానిక కార్పొరేటర్ గాని ఎమ్మెల్యే గారు గాని ఆ పనులు వేగంగా పూర్తి చేయాలనే దృష్టి లేదని, స్థానిక ప్రజలు మాకు ఫిర్యాదు చేశారని, ఇంటింటికి వచ్చి మీకు ఇళ్ల పట్టాలు ఇస్తామని సొంత ఇంటి కల నెరవేరుస్తామని చెప్పి గత మూడేళ్లుగా చెబుతున్నారని, ఇప్పటివరకు కనీసం మాకు హామీ పత్రం కూడా ఇవ్వలేదని, మేము డబ్బులు కట్టి ఇళ్ల పట్టాలు తీసుకోనీ ఎక్కడో దూర ప్రాంతాల్లో ఎందుకు ఉండాల ?అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, నిత్యవసర సరుకుల ధరలు పెరిగిపోయాయని, పన్నులు విపరీతంగా పెంచేశారని, వాటి గురించి మాట్లాడాలన్నా కూడా భయపడే పరిస్థితి వైసీపీ ప్రభుత్వంలో ఉన్నాయని స్థానిక ప్రజలు తెలియజేస్తున్నారని, 100% ఈ ప్రభుత్వాన్ని మార్చేస్తామని పవన్ కళ్యాణ్ గారు ఒక్క పిలిపిస్తే ఆ పిలుపుకి మేము అందరం కూడా కట్టుబడి ఉంటామని, తెలియపరచి మమ్మల్ని మరింత ఉత్సాహపరుస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే మాపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, వెల్లంపల్లి శ్రీనివాస్ మీరు ప్రజారాజ్యం పార్టీలో ఉన్నప్పుడు మీరు తిరగకపోయినా అదృష్టంతో ఎమ్మెల్యే అయిపోయావని, 2019 ఎన్నికల్లో మళ్ళా వేవ్ లోఅదృష్టం కొద్దీ ఎమ్మెల్యేగా గెలిచారని, ఇంటింటికి తిరగడం అంటే రోజుకి ఒక బూత్ అవ్వడమే కష్టమని మీలా ఈదురు గాలులకి కొట్టుకొచ్చిన వాడికి కష్టం ఏమితెలుస్తుందని, పైరవీలుచేసేవారకి, గుళ్ళలో కాంట్రాక్టర్లు దగ్గర డబ్బులు కొట్టేసే వాడికి దేవాలయాలు దోచుకునే నీలాంటోడికి ఇంటింటికీ ప్రచారం అంటే ఏంతెలుస్తుంది మేము కష్టపడి కొండలెక్కి ఇంటింటికి తిరిగి ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుని అదే విధంగా ఆ సమస్యలను నివృత్తి చేయడానికి స్పందనలోనో సిపి గారిని లేక కమిషనర్ గారిని కలవడం జరుగుతుందని మీరు చేయవలసిన పనులు మేము చేయావలస్సీ వస్తుందని కనీసం నువ్వు ఎక్కడైనా డ్రైనేజీలు పూడికలు తీయించడం గాని దోమల మందులు చల్లించడం గాని ఇలాంటి పనులు ఎప్పుడైనా చేసావా కరెంటు స్తంభాలు వేయించడం గాని, నేల బోర్లు తవ్వించడం కానీ ఎక్కడ అన్న చేశావా కనీసం ప్రజా సమస్యల గురించి వారితో ఎప్పుడైనా మాట్లాడావా ఇవి ఏమీ కూడా నువ్వు చేయకుండా నీకు ప్రజా సమస్యల గురించి ఏం తెలుస్తుంది అని ఎక్కడో సుడిగాల్లో కొట్టుకొచ్చి ఎమ్మెల్యే అయిన మీరు గాలి మాటలు మాట్లాడితే ఉపేక్షించేది లేదని, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు గత కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన అభ్యర్థులకు ఇక్కడ ఓట్లు రాలేదని మాట్లాడుతున్నాడని గత కార్పొరేషన్ ఎన్నికల్లో మా అభ్యర్థులందరూ కూడా గట్టి పోటీ ఇచ్చారని మా జనసేన అభ్యర్థులుకు సరైన అవగాహన లేక మివారు గెలిచారని, లేకపోతే మా అభ్యర్థుల చేతులో చావు దెబ్బతినెవారని, మా అభ్యర్థుల గురించి మా నాయకుల గురించి తక్కువ చేసి మాట్లాడితే నీలాంటి ఎదవన్నర ఎదవలకి ఏ విధంగా బుద్ధి చెప్పాలో మాకు బాగా తెలుసు అని అదేవిధంగా పశ్చిమ నియోజకవర్గంలో వారాహి వాహన పూజా కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలి వచ్చారని ఆరోజే నీ ఓటమి ఖరారు అయిందని వారాహి వాహన నట్లు బిగించడానికి కూడా పనికిరాని నువ్వు వారాహి వాహనంపై విమర్శలు చేస్తే మేము ఊరికినేది లేదని ఆల్రెడీ పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలు కూడా నిర్ణయించుకున్నారని పశ్చిమ నియోజకవర్గంలో నీ ఓటమి తప్పదని ఇక్కడ జనసేన పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఇక్కడ పోతిన మహేష్ అత్యంత భారీ మెజారిటీతో గెలుస్తాడని ఈ సందర్భంగా మాట్లాడటం జరిగింది.

మల్లేపు విజయలక్ష్మి గారు మాట్లాడుతూ ఇంటింటికి రాబోయే జనసేన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 53 డివిజన్లో పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన మహేష్ గారి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి కూడా వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగిందనీ ప్రతి ఒక్కరు కూడా జనసేన పార్టీకి పూర్తి మద్దతు తెలుపుతున్నారని అదేవిధంగా ఈ సందర్భంగా మీడియా ముఖంగా తెలియజేసేది ఏమనగా కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు గారికి తెలియజేస్తుంది ఏమంటే మీరు పదే పదే పవన్ కళ్యాణ్ గారిని విమర్శిస్తే నాలుక చీరుస్తానని అదే విధంగా మీరు కాపు కార్పొరేషన్ చైర్మన్ అయ్యుండి కాపులకి ఒక్క పథకం అయినా ఇప్పించ గలిగారా అదే విధంగా కాపు కార్పొరేషన్ కి నుండి ఒక్క రూపాయి అయినా కాపులకి వేయించ గలిగారా నీకు దమ్ముంటే దీనికి సమాధానం చెప్పాలని అదేవిధంగా విదేశీ విద్య పథకం గాని పెళ్లి కానుక గాని రుణాల గాని అదేవిధంగా కాపుల



అభివృద్ధి గురించి మీరు ఏమైయినా చేయగలిగారా మీరు కాపు కార్పొరేషన్ చైర్మన్ అయ్యి ఉండి కాపులు కోసం ఏమి చేశారో సమాధానం చెప్పాలని మీరు ఖాళీ కార్పొరేషన్ కి చైర్మన్ గా ఉండి మీకు చేతకాక మీకు జగన్ మోహన్ రెడ్డి గారు మెడలో కాపు కార్పొరేషన్ అని ఒక ట్యాగ్ వేశారని మీరు ఖాళీ అని మీ వల్ల ఏ ఉపయోగం లేదని అది మీరు గమనించాలని ఇవేమీ చూసుకోకుండా మీరు పవన్ కళ్యాణ్ గారిని విమర్శిస్తే కాపు మహిళల చేత చెప్పు దెబ్బలు తింటారని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నానని అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి గారు కాపు కార్పొరేషన్ కి సంవత్సరానికి 2000 కోట్ల రూపాయలు ఇస్తానని చెప్పడం జరిగిందని మరి ఈ ఐదు సంవత్సరాల గాని పదివేల కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉందని వాటి గురించి మీరు జగన్మోహన్ రెడ్డి గారిని నిలదీయగలిగారా అని కాపుల్ని మోసం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గారు అని ఈ విషయం ప్రతి ఒక్క కాపు సామాజిక వర్గానికి తెలుసని మీరు కాపులు ఏదో ఉద్ధరిచ్చినట్టు పవన్ కళ్యాణ్ గారినీ విమర్శిస్తే ఊరుకునేది లేదని కాపుల్ని మోసం చేసిన వ్యక్తి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు అని అటువంటి వారిని వెనకేసుకొచ్చిన మీరు కాపుల ద్రోహి అని మీరు పదే పదే జగన్మోహన్ రెడ్డి గారిని వెనకేసుకొచ్చి పవన్ కళ్యాణ్ గారి మీద అవాకులు చవాకులు పేలితే కాపు మహిళల చేత చెప్పులు దెబ్బలు తింటారని అదేవిధంగా మా కాపు మహిళల పూర్తి మద్దతు ఈసారి పవన్ కళ్యాణ్ గారికి జనసేన పార్టీకేనని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రేఖపల్లి శ్రీను, పిల్లా శ్రీకాంత్, నాగూర్, మోహన్ రావు, డివిజన్ అధ్యక్షులు కోరగంజి వెంకటరమణ, మల్లెపు విజయలక్ష్మి, తిరుపతి అనూషా, , సిగానంశెట్టి రాము , ఆకుల రవిశంకర్, రెడ్డిపల్లి గంగాధర్, షేక్ అమిర్ భాష, తమ్మిన.లీలాకరుణాకర్ ,అడ్డూరి తమ్మారావు, బొమ్ము. రాంబాబు నల్లబిల్లి కానకారావు, వేంపల్లి గౌరీ శంకర్ సబిన్కర్ నరేష్, పొలిచేరి రమేష్,బొట్టా సాయి,పోలిశెట్టి శివ, తదితరులు పాల్గొన్నారు

# అబద్దాలు, చేసే మోసాలని ప్రజలు నమ్మే స్థితిలో లేరు : ముత్తా శశిధర్

**కాకినాడ సిటి ( జనస్వరం )** : జనసేన పార్టీ కార్యాలయంలో పి.ఏ.సి సభ్యుడు & కాకినాడ సిటి జనసేన పార్టీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ పత్రికా విలేఖరుల సమావేశంలో పాల్గొంటూ నిన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారి మత్స్యకార భరోసా పథకంలో భాగంగా వేటనిషేధంలో వారికి ఇచ్చే జీవనభృతి వగైరా చెప్పిన విషయాలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ప్రభుత్వ కార్యక్రమాల సభలో రాజకీయాలు ప్రస్తావిస్తూ దాన్ని రాజకీయ సభగా మార్చిన ఘనత ఆయనదే అన్నారు. ఆయనచేప్పే అబద్దాలు, చేసే మోసాలని ప్రజలు నమ్మే స్థితిలో లేరంటూ ఇచ్చింది గోరంత, చెప్పుకునేది కొండంత అని ఎద్దేవా చేసారు. ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ దేశంలో విస్తారమైన తీరప్రాంతం కలిగిన రాష్ట్రంగా మన రాష్ట్రం ఉన్నదని అందుకే మరో మూడు పోర్టులు నిర్మించబోతున్నాం అని ముఖ్యమంత్రి శంఖుస్థాపనలు మాత్రమే చేసి వాటి ఊసు పట్టించుకోడంలేదని విమర్శించారు. మత్స్యకార భరోసా అంటూ వారికోసం అవి చేస్తున్నాం ఇవి చేస్తున్నాం అని తన పత్రికలో పేద్ద ప్రకటన ఇచ్చి రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులందరినీ మోసం చేస్తున్నారన్నారు. తీరా చూస్తే రాష్ట్రంలో అతితక్కువగా కాకినాడ సిటిలో కేవలం 4117 మందిని అర్హులుగా లెక్కకట్టడం జరిగిందనీ, వారికి నిధులు విడుదల అయ్యాయో లేదో తెలియదన్నారు. అంటే కాకినాడ సిటిలో కేవలం అంతమందే మత్స్యకారులున్నారా అని ప్రశ్నించారు. పైగా రాష్ట్రంలో లబ్దిదారులు గత సంవత్సరం కన్నా 25 శాతం ఈయేడు పెరిగారని చెప్పరనీ మరి కాకినాడలో ఆమేరకు పెరగకపోడంలో మర్మం ఏంటో ఆయనకే తెలియాలన్నారు. గణాంకాలను పరిశీలిస్తే డీజిల్ కు సబ్సిడీ రూ.6/- నుండీ రూ.9/- పెంచామని చెపుతున్నారనీ మరి ఈ రాష్ట్ర



ప్రభుత్వం లీటరుకి రూ. 31.69/- పన్నుల రూపంలో వసూలు చేస్తూ పేద మత్స్యకారులకి కేవలం 300 లీటర్లకు రూ.9/- ఇస్తున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇది మోసం కాదా అని అడిగారు. ఆర్.బి.కె ల ద్వారా వలలు, మందులు వగైరా అందచేస్తున్నామని ప్రకటనలో తెలిపారనీ మరి కాకినాడలో ఏ ఆర్.బి.కె ద్వారా ఇవన్నీ నాలుగువేల మంది మత్స్యకారులకి అందచేసారో తెలపాలని డిమాండ్ చేసారు. ఇతర ఏపథకాలు అందని వారికి ఈ పథకం ఇస్తామని చెపుతున్నారని అంటే కాకినాడ సిటిలో 4117 మందికి మాత్రమే ఎలాంటి పథకాలు అందలేదని చెపుతున్నారా అని అడిగారు. ఇరవై అయిదు వేల మందిని ఎన్రోల్ చేసామని చెప్పి నాలుగు వేలమందికే ఇవ్వడం చాలా దారుణమన్నారు. బతకడానికి 60 యేండ్లు దాటిన వేటకు వెళ్ళుతుంటే వారిని అనర్హులుగా భావిస్తే వారికి వృద్ధప్య పించనూ ఎందుకు మంజూరు చేయలేదు అని 18 యేండ్లు దాటలేదని కొంతమందికి తీసేసారనీ మరి వారికి అమ్మవొడి ఇచ్చి చదువుకోమని ప్రోత్సహించరెందుకని అడిగారు. గత కొన్నిరోజుల కిందట తమ నాయకుడు ఆదేశారమేరకు నాదెండ్ల మనోహర్ గారి ఆధ్వర్యంలో తామంతా కలిసి మత్స్య శాఖ అధికారులకి ప్రతి ఒక్క మత్స్యకారునికీ జీవనభృతి అందచేయాలని కోరుతూ తగిన వివరాలతో వినతి పత్రాన్ని అందచేసామనీ, అయినా వాటిని పరిశీలించకుండా బుట్టదాఖలు చేయడం తీవ్రమైన విషయమని, రానున్న రోజుల్లో అనర్హులుగా తీసివేసిన ప్రతి మత్స్యకారుని ఇంటికీ తాను జనసేన పార్టీ తరపున వెళ్ళి ఈవిషయమై సంఘీభావాన్ని తెలియచేసి వారికోసం పోరాటం చేసి సాధిస్తామన్నారు, లేకపోతే ఈ వై.ఎస్.ఆర్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాకినాడ సిటి జనసేన పార్టీ అధ్యక్షుడు సంగిశెట్టి అశోక్, స్టేట్ జాయింట్ సెక్రెటరీ వాసిరెడ్డి శివ, జిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ, సిటీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ & ఓలేటిరాము, మడ్డు విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ ర్యాలీ రాంబాబు, అమర్నాథ్, ఎల్లాజీ, జనసైనికులు పాల్గొన్నారు.

## బర్సింగి పంచాయతీలో జనసైనికుల ఆత్మీయ సమావేశం

**పాడేరు ( జనస్వరం ) :** పాడేరు మండలం బూరుగుపుట్టు గ్రామం బర్సింగి పంచాయతీలో జనసేనపార్టీ పాడేరు మండల అధ్యక్షులు నందోళి మురళీకృష్ణ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంకి రోడ్ల మీద ప్రజల ప్రాణాల మీద బాధ్యత లేని ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. సీసీ రోడ్ సమస్య, ప్రభుత్వాలు మారినప్పటికీ ఈ గ్రామంలో సమస్య కోసం పట్టించుకొనే అధికారులు లేక పోవడం చాలా బాధాకరమని అన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామస్తులకు సీసీ రోడ్ నిర్మాణం పనులు పూర్తి అయ్యేలా చేస్తామని తెలిపారు. కనీసం ప్రజలు తాగే మంచినీటి సౌకర్యం లేక కలుషిత నీరు తాగడం వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. తక్షణమే వైసీపీ ప్రభుత్వం అధికారులు, తక్షణమే ఈ గ్రామంలో మంచి నీటి సదపాయం కల్పించవలసినదిగా డిమాండ్ చేశారు. అలాగే ప్రజలకు జనసేన పార్టీ సిద్ధాంతాలు మేనిఫెస్టో గ్రామస్తులకు తెలియజేశారు. జనసేన పార్టీ బలోపేతానికి గ్రామస్తులు అందరూ కంకణం కట్టుకొని జనసేన పార్టీ అధికారం వచ్చేలా కృషి చేయాలని తెలిపారు.



వైసీపీ ప్రభుత్వం చేసే తుగ్లక్ పరిపాలనను తరిమికొట్టి పవన్ కళ్యాణ్ కు ఒక్క అవకాశం ఇవ్వవలినదిగా కోరారు. వైసీపీ ఓటు బ్యాంకును ఛీల్చడమే ప్రధాన అజెండాగా పని చేసి జనసేన ప్రభుత్వం వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. అలాగే ప్రతి గ్రామంలో పర్యటించిన జనసైనికులకు ప్రజలు ఆదరించడం చూసి ధన్యవాదాలు తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడేరు జనసేన పార్టీ మండల అధ్యక్షులు నందొలి మురళికష్ణ, జనసేన మండల నాయకులు, అప్పలరాజు, సురేష్, గ్రామస్తులు, గంగధర్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు

## మై ఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో 65వ రోజు " జనం కోసమే జనసేన పాదయాత్ర "

**మదనపల్లి ( జనస్వరం ) :** జనం కోసమే జనసేన పాదయాత్ర 65వ రోజు మదనపల్లి నియోజకవర్గంలోని కొండా మరి పల్లి గ్రామంలో ఈరోజు నిర్వహించడం జరిగింది. జనసేన పార్టీ నాయకులు రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటరీ సమన్వయకర్త డాక్టర్ మై ఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో గత 65 రోజుల నుంచి జనం కోసమే జనసేన పేరుతో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఇంటింటికి జనసేన పార్టీ



సిద్ధాంతాలను జనసేన పార్టీ మేనిఫెస్టోను ప్రతి ఇంటికి లక్ష్యంగా ఈ కార్యక్రమం గత 65 రోజులుగా మదనపల్లి నియోజకవర్గంలోని కాశిరావుపేట దగ్గర నుంచి మదనపల్లి రూరల్ మండలం మొత్తం జరుగుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ముఖ్యంగా మదనపల్లి నియోజకవర్గంలోని సమస్యలు వెలిగితే సమస్యలపై పోరాడి ప్రజల తరఫున పోరాటమే లక్ష్యంగా తలపెట్టినటువంటి ఈ పాదయాత్ర ఈరోజుతో 65 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కొండా మరిపల్లిలో ప్రజల ఆదరాభిమానాలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సల్మాన్ చంటి, సునీత, షబ్బీర్, పవన్, దామోదర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉన్న రోడ్లను బాగు చేయాలని వైసీపీ నాయకులను హెచ్చరించిన రోసనూరు సోమశేఖర్

**సూళ్లూరుపేట ( జనస్వరం ) :** జనసేన పార్టీ దొరవారి సత్రం మండలం ఉపాధ్యక్షుడు యల్లంపాటి రిషి మరియు ప్రధాన కార్యదర్శి మణి ఇచ్చిన సమాచారం మేరకు సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ యువనేత రోసనూరు సోమశేఖర్ వారితో వెళ్లి గ్రామంలోని రోడ్లను పరిశీలించారు. హైవే నుంచి పాలెంపాడు మీదుగా వేణుంబాక గ్రామం వెళ్లే రోడ్డు చాలా అధ్వానంగా అస్తవ్యస్తంగా తయారయిందని అన్నారు. దారి పొడవునా పెద్ద పెద్ద గుంతలతో ప్రయాణికులకు చాలా అసౌకర్యంగా తయారైందని, అభివృద్ధిపై నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ వైసీపీ పాలనపై సోమశేఖర్ అసహనం వ్యక్తపరిచారు. అలానే వేణుంబాక జనసైనికులను కలిసి రోడ్డు గురించి అధికారులతో చర్చిద్దామని హామీ ఇచ్చారు. అధికారులను ఉద్దేశించి వేణుంబాక రోడ్డు విషయంలో చొరవ తీసుకోవాలని వారిని అభ్యర్థించారు. అలానే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని చేసే దిశగా మొదలుపెట్టిన మన ఇల్లు – మన జనసేన కార్యక్రమం గురించి వివరించారు. అదేవిధంగా గతంలో పాలెంపాడు గ్రామంలో వీధిలైట్లు సమస్య మరియు కరెంటు పోలు పడిపోయే పరిస్థితిలో ఉంది, ఆ ప్రాంతంలో పసిపిల్లలు



తిరుగుతూ ఉంటారు అని స్థానికులు తెలియజేయగా AE గారికి మరియు సెక్రటరీ గారికి ఫోన్ కాల్ చేసి సమస్యలను పరిష్కరించవలసిందిగా జనసేన తరపున సోమశేఖర్ అభ్యర్థించారు. వెంటనే స్పందించి సమస్య పరిష్కరిస్తామని బదులిచ్చిన అధికారులు ఇరువురికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ముంచుతారా.. తేలుస్తారా..? — త్యాడ రామకృష్ణారావు (బాలు)

**విజయనగరం ( జనస్వరం ) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చాలా పరిణితితో ఉన్నాయని.. గతంలో కంటే ఇప్పుడు ఆయన పూర్తి రాజకీయ అవగాహనతో మాట్లాడుతున్నారని.. ఇప్పుడంతా పెద్దలు, మేధావులు అంటున్న మాటని విజయనగరం జానసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) అన్నారు. ఆయన



అంటుంది నిజమే.. ముందు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా జన సైనికులు కృషి చేయాలే తప్ప తమ పార్టీ నేతలపై ఫిర్యాదులు కాదు అంటున్నారు. పొత్తుల విషయం నాలుగు గోడల మధ్య కాదు నలుగురికి తెలిసేలా మీడియా ముందుకు వచ్చి చెబుతాను అంటున్నారు. మన బలం ఏమిటో ముందు మనం బేరీజు వేసుకుని, ఆపై సీఎం సీటులో ఎవరా అనేది ఆలోచిద్దాం తప్పితే, తానే సీఎం లేదా చంద్రబాబు ను సీఎంను చేస్తానని అనుకోవద్దని జనసేన శ్రేణులకు సూటిగా చెబుతున్న వ్యాఖ్యల్లో పవన్ రాజకీయ పరిణితి కనిపిస్తోందన్నారు. ఇన్నాళ్లు పార్టీ అంతర్గతంగా జరిగిన పరిణామాలపై బహిరంగంగా వ్యాఖ్యలు చేయని పవన్, ఇలా పార్టీని క్రమశిక్షణలో పెట్టే దిశగా అడుగులు వేయడం శుభపరిణామన్నారు.

## కోవూరు ప్రసన్న చేసిన అక్రమాలన్ని బయటపెడతాం : గునుకుల కిషోర్

**నెల్లూరు ( జనస్వరం ) :** కోవూరు MLA ప్రసన్న బందిపోటులా తయారయి అక్రమంగా గ్రావెల్ ఇసుక తవ్వకాల్లో నిమగ్నమై ఉన్నాడని నెల్లూరు జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మీడియా ముందు అన్నారు. ఆయన మాట్లాడుతూ కోవూరు ప్రసన్న చేసిన అక్రమాలన్నీ బయటపెట్టి ప్రజలతో చెప్పులు కొట్టి చెప్పుతో కొట్టించే రోజులు దగ్గరపడ్డాయి.



కాపులు కాకులు కాదు ఇటు తరిమేస్తే అవతల పక్క వెళ్లడానికి ఈసారి సమగ్రమైన ఆలోచనలతోనే ఉన్నారు. వ్యక్తిగతంగా ఎదుగుదలకు కులాన్ని అడ్డుపెట్టే నాయకులని నమ్మే పరిస్థితి రోజులు పోయాయి. అనుచరుడు అమ్మ అక్క ఆలీ అంటూ ప్రెస్ మీట్ పెట్టి తిడుతుంటే బాగా మాట్లాడాడు అని చెప్పిన ప్రసన్న... ఎలా మాట్లాడాలి అనేది నువ్వు చెబితే నేర్చుకోవాలి. కోరు నియోజకవర్గంలో అక్రమంగా జరుగుతున్న ఇసుక గ్రావెల్ రవాణాల గురించి కలెక్టర్ గారికి మరియు ఎస్పీ గారికి ఫిర్యాదు ఇచ్చిన అనంతరం మీడియాతో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పై విధంగా తెలిపారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ తరఫున కోవూరులో నియోజకవర్గం లో జరుగుతున్న అక్రమంలో ఆగడాలను బయటపెట్టి బయటపెడతామని కన్నబిడ్డల్లా చూసుకోవాల్సిన ప్రజలను అవస్థలు పాలు చేస్తున్న ప్రసన్న నిజ స్వరూపాన్ని బయటపెట్టి రానున్న రోజుల్లో జనసేన పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హేమచంద్ర యాదవ్, నారాయణ, శరవణ ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమిస్తాం : పటాన్ చెరువు జనసేన నాయకులు

**పటాన్ చెరువు ( జనస్వరం ) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజా సమస్య లపై ఉద్యమించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పటాన్ చెరువు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ యడమ రాజేష్ తెలిపారు.



రామచంద్రాపురంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో నియోజకవర్గం, జిహెచ్ఎంసి, మున్సిపాలిటీ, గ్రామస్థాయిలో జనసేన కమిటీలను వేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిస్తామని తెలిపారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరుస్తామని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయని తెలిపారు. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వాటిపై ఉద్యమించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో జనసేన పార్టీని ఒక శక్తివంతంగా తయారు చేస్తామని తెలిపారు. నాయకులు చంద్రకాంత్, శ్రీకాంత్, శ్రీరామ్, మనోహర, మహేష్, లక్ష్మణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## లుంబూరు గ్రామ ప్రధాన సమస్యలపై MPDO కి వినతి పత్రం



**పాలకొండ ( జనస్వరం ) :** పాలకొండ మండలం స్థానిక పాలకొండ లుంబూరు మధ్య గల రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఎంపిడిఓ దొంక త్రినాధులకు పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గర్భాన సత్తిబాబు మాట్లాడుతూ.. లుంబూరు గ్రామంలో BC కాలనీలో రోడ్డు లేదని, కలువాలు లేకపోవడం వల్ల, నీరు నిల్వలు అధికంగా ఉండడం వలన, దోమలు వ్యాపించడం జరుగుతోందన్నారు. అక్కడ నివసించే ప్రజలు దోమకాటుకు గురై, డెంగ్యూ, మలేరియా వంటి, వివిధ రకాల వ్యాధులు వ్యాపిస్తుండటంతో అక్కడి ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని గర్భాన సత్తిబాబు తెలియపరిచారు. వివరణ అనంతరం ఎంపీడీవో గారు స్పందించి, తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. పనులు వేగవంతం చేసేందుకు ఆదేశాలు జారీ చేస్తామని, లుంబూరు బీసీ కాలనీ CC రోడ్డు కి నిధులు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# రైతులకు ఒక చట్టం... కబ్జాదారులకు మరో చట్టమా ???



**రాజంపేట ( జనస్వరం ) :** 95 సెంట్లు పొలంలో నాటిన చెట్లను తొలగించిన అధికారులు. లబోదిబో ఏమంటున్న రైతు కుటుంబం. సుండుపల్లి మండలంలోని మల్లక్కగారిపల్లికి చెందిన రెడ్డి చర్ల వెంకటరమణ అనే రైతు 95 సెంట్ల ప్రభుత్వ భూమిలో నాటిన మామిడి చెట్లను రెవెన్యూ అధికారులు బుధవారం తొలగించినట్లు తెలిపారు. లోకాయుక్త ఆదేశానుసారం దాదాపు 60 మామిడి చెట్లను కూకటివేళ్లతో పేకలించినట్లు రైతు ఆవేదనను వ్యక్తం చేస్తున్నాడు. జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ విషయం తెలుసుకుని అక్కడికి వెళ్లి పర్యటించి అక్కడ దృశ్యాలు నష్టాన్ని పరిశీలించి రైతుకు జరిగిన అన్యాయం చాలా దౌర్భాగ్యమని అన్నారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సుండుపల్లి మండల కేంద్రంతో పాటు మండల కేంద్రానికి ఇరువైపులా ప్రభుత్వ స్థలాలు కబ్జాదారుల కనుసనల్లో కబ్జాలకు గురవుతుంటే పట్టించుకోని రెవెన్యూ అధికారులు బోరు వేసి చెట్లు నాటి వ్యవసాయం చేస్తున్న రైతు చెట్లను తొలగించడం ఏమిటని జనసేన తరపున తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా గ్రామస్తులు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపులా ఉన్న ప్రభుత్వ స్థలాలు, వంకలు, చెరువులు, గుట్టలు కబ్జాలకు గురవుతుంటే పట్టించుకోని అధికారులు రైతులపై పెత్తనం చెలాయించడం ఏమిటని పలువురు ప్రజా సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. రైతుకు ఉన్న స్థలం పక్కన కాస్తో కూస్తో ప్రభుత్వ భూమి వ్యవసాయానికి వినియోగిస్తే నేరం... ప్రభుత్వ స్థలాలు కబ్జాదారుల కనుసనల్లో అధికారుల సహకారంతో విక్రయాలు చేయడం నేరం కాదా అని రైతులు అధికారుల తీరును తప్పుపడుతున్నారు. సుమారు రెండు సంవత్సరాలకు పైగా కన్నబిడ్డల్లా పెంచుకున్న మామిడి చెట్లను అధికారులు కనికరం లేకుండా నరికేశారని రైతు బోరుమని విలపించారు.

# సీఎం ఇంటికి కూతవేటు దూరంలో అక్రమ ఇసుక దందా



గుంటూరు ( జనస్వరం ) : తాడేపల్లి మండలం, గుండెమెడ గ్రామంలో అక్రమ ఇసుక త్రవ్వకాలపై చిల్లపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన క్వారీని పరిశీలించడమైనది.. అక్రమ ఇసుక తవ్వకాలు ఆంధ్రప్రదేశ్ అడ్డగా తయారైందని.. ముఖ్యమంత్రి ఇంటికి కూతవేటు దూరంలోనే నదిగర్భరంలో యథేచ్ఛగా అక్రమ ఇసుక తవ్వతున్న పట్టించుకున్న నాధుడే లేదని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు.. తాడేపల్లి పరిధిలోని గండిమొడ గ్రామంలో లీజు అయిపోయిన కూడా ఇసుక తవ్వకాలు చేస్తున్నారని విషయం తెలుసుకుని క్వారీ వద్దకు జనసైనికులతో వెళ్లి చూడడం జరిగిందని అన్నారు. యథేచ్ఛగా ప్రకృతిని దోచుకుంటున్నారని విమర్శించారు. పెద్ద పెద్ద ప్రోక్లిన్ తో నదిగర్భరంలో తోడి ఇసుకను బయటకు తిస్తున్నారని రాబోయే విపత్తులు వస్తే ముఖ్యమంత్రి అడ్డంగా నిలబడతాడా అంటూ ప్రశ్నించారు. మాట్లాడితే పవన్ కళ్యాణ్ గారిని విమర్శించే పరాదాల ముఖ్యమంత్రికి ఇంటికి దగ్గరలో చెరువులో జరిగే అక్రమ ఇసుక తవ్వకలు కనపడలేదా? లేక కళ్ళు మూసుకున్నారా అంటూ గాదే విమర్శించారు. లీజు పత్రాలను చూపించాలని డిమాండ్ చేశారు.. అక్రమాలను అడ్డుకోవాల్సిన పోలీసులు జనసేన పార్టీ వారిని అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇసుక తవ్వకాలు అపకపోతే జిల్లా వ్యాప్తంగా ఇసుక రీచ్ ల వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. సీయం ఇసుక దొంగలు పట్టుకొని చర్యలు తీసుకోవాలని గాదె కోరారు. జేపీ గ్రూప్ పేరుతో అక్రమ తవ్వకాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారని. ఇది భవిష్యత్ తరాల ఆస్తిని దోచుకోవడమేని రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు చల్లపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ శేఖర్, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లిక, జిల్లా ప్రధాన కార్యదర్శి నారదాసు ప్రసాద్,జిల్లా కార్యదర్శి రావి.రమ, జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, ఎంటిఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, శెట్టి.రామకృష్ణ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, తాడేపల్లి మంగళగిరి మండల కమిటీ సభ్యులు గుండిమెడ చిర్రావూరి గ్రామ రైతులు, గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అప్రకటిత కరెంట్ కోతలను ఆపకపోతే విద్యుత్ భవనాలను ముట్టడిస్తాం

**గుంటూరు ( జనస్వరం ) :** జిల్లాలో అనధికారికంగా విధిస్తున్న కరెంట్ కోతలను యుద్ధప్రాతిపదికన అరికట్టకపోతే విద్యుత్ భవనాలతో పాటూ ఎమ్మెల్యేల కార్యాలయాలను ముట్టడిస్తామని జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. కొన్ని రోజులుగా వేళాపాళా లేకుండా అనధికారికంగా కరెంట్ కోతలను విధించటంపై ఆయన గురువారం తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఇంట్లో ఉంటే ఉక్కపోతతో , బయటికి వెళ్తే వడగాల్పులతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఇళ్లల్లో కరెంట్ లేకపోతే ప్రజలు ఎలా ఉండారని ప్రశ్నించారు. పిల్లలు , వృద్ధుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వేసవికాలంలో విద్యుత్ వాడకం ఎక్కువ ఉంటుందన్న విషయం ప్రభుత్వానికి , అధికారులకు తెలియదా అని విమర్శించారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువ ఉంటాయని జాతీయ విపత్తు సంస్థలు మొత్తుకుంటున్నా పాలకులు , అధికారులు మొద్దు నిద్రపోతున్నారని ధ్వజమెత్తారు. వేసవికాలం సమీపిస్తున్న సమయంలో ఒక్కసారి కూడా విద్యుత్ పంపిణీపై సమీక్షలు నిర్వహించలేనంత దుస్థితిలో పాలకులున్నారని విమర్శించారు . గుంటూరు నగరం మొత్తం విద్యుత్ కోతలతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నా స్థానిక శాసనసభ్యులు మద్దాలి గిరి, మహమ్మద్ ముస్తఫాలు నిమ్మకునీరెత్తినట్లు వ్య వ హ రిం చ టం సిగ్గుచేటన్నారు. ఏసీ కార్లలో తిరుగుతూ, ఏసీ గదుల్లో ఉండే వాళ్ళకి ప్రజల అవస్థలు ఎట్లా తెలుస్తాయని దుయ్యబట్టారు. వైసీపీ నేతలకు దమ్మూ ధైర్యం ఉంటే ఇప్పుడు గడప గడపకు వచ్చి మా నమ్మకం నువ్వే స్టిక్కర్లు అతికించాలని కోరారు. సర్ చార్జీల పేరుతో పాటూ వివిధ రకాలుగా విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి ముక్కుపిండి వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ విద్యుత్ ను నిరంతర సరఫరా చేయకపోవటంపై లేదని మండిపడ్డారు. విద్యుత్ ఆగిన సమయంలో అధికారులు కనీస సమాచారం కూడా చెప్పకపోగా ఇష్టానురీతిలో అహంకారపూరితంగా సమాధానాలు చెతున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.




## చీడికాడ జనసేన పార్టీ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు




**మాడుగుల ( జనస్వరం ) :** చీడికాడ జనసేన పార్టీ కార్యాలయంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం. అనంతరం తర్వాత చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. తదుపరి పార్టీ విధివిధానాలు పార్టీని ఏ విధంగా బలోపేతం చేసుకోవాలని జనసేన నాయకులు చర్చించారు. నియోజకవర్గ నాలుగు మండలాల నుండి వచ్చిన నాయకులు సలహాలు సూచనలు మేరకు తర్వాత జరగబోయే కార్యక్రమాల కోసం చర్చించడం జరిగింది. ప్రతి ఒక్కరు తమ తమ పరిధిలో పార్టీని బలోపేతం దిశగా అడుగులు వేసేలా కార్యచరణ రూపొందించుకొని ముందుకు నడవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు జనసేన ఆధ్వర్యంలో గ్లూకోజ్, చక్కెర పంపిణీ



**నెల్లిమర్ల ( జనస్వరం ) :** డెంకాడ మండలం, జొన్నాడ గ్రామంలో ఎండలు మండుతున్నాయి. ఎండలు ఎక్కువగా వుండడం వలన కూలి పనులుచేసుకునే వారికి, వృద్ధులకు వడదెబ్బ తగిలే అవకాశం ఎక్కువగా ఉంటుంది. చాలా మంది వడదెబ్బకు ఇబ్బంది పడడం గుర్తించి, చెరువు పనులు చేసుకునే వారు ఈ వడదెబ్బకు గురవడం తెలుసుకొని వారికి గ్లూకోజ్ మరియు చక్కెర జనసేనపార్టీ తరపున దిండి రామారావు ఆధ్వర్యంలో అందించడం జరిగింది. అదేవిధంగా జనసెన పార్టీ సిద్ధాంతాల గురించి, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేశ్, ప్రసాద్, ఆదినారాయణ, మహేష్, సుధాకర్, కిరణ్, పైడిరాజు మొదలగు జన సైనికులు పాల్గొన్నారు.

## కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా జనసేన



**అనంతపురం ( జనస్వరం ) :** అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో రాణినగర్, భవాని నగర్ నందు అనంతపురం నియోజకవర్గ ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో ఆ ఆశయాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను, క్రియాశీలక సభ్యత్వ ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, మురలీకృష్ణ, దేవరాయల విజయ్, భవానీ నగర్ మంజునాథ్, కిరణ్, కుమార్, వెంకటరమణ ప్రసాద్ బాల కార్తీక్, ముకుంద, వెంకట సాయి కృష్ణ, ధీరజ్, ఇమ్రాన్, సాయి, ప్రవీణ్ కుమార్, రషీద్, నారాయణ నాయక్, సురేంద్ర, హేమంత్ నాయక్, కళ్యాణ్, కర్ణ, ప్రసన్న నాయక్, రాజు, మహేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రణీత్ కుమార్, మహేశ్వర్ రెడ్డి ఈశ్వరయ్య, ఓబులేసు మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దత్తపుత్రుడు ప్యాకేజీ అంటే పాదరక్షలు విరిగిపోతాయి జగన్ రెడ్డి




**అనంతపురం ( జనస్వరం )** : అనంతపురం జనసేన కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో జనసేన నాయకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం భావితరాల భవిష్యత్తు కోసం జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వ్యతిరేకత ఓటు చీలకుండా రాష్ట్రంలో మిగిలిన ప్రధాన పార్టీలు కలుపుకొని వచ్చే ఎన్నికలకు సిద్ధం అని చెప్పిన విషయం తెలిసిందే. నీ గుండెల్లో గుబులు మొదలైందా జగన్? అసహనముతో నీవు మాట్లాడుతున్న తప్పుడు మాటలని ఖండిస్తున్నాం? నీ కల్లిబుల్లి మాయ మాటలు, నీ పతివ్రత మాటలు.. ఇంక మేము నమ్మం జగన్!!. ఇంక ప్యాకేజీ, దాచుకోవడం దోచుకోవడానికి విషయానికొస్తే గురిగింజ తన నలుపు ఎరగదు అన్నట్లు మీ తాత గారి రాజారెడ్డి హయాంలో పులివెందుల, కదిరి పరిసర ప్రాంతాల్లో దారి దోపిడీలు దొంగతనాలు చేయించింది ఎవరు? జగన్ అంటూ ధ్వజమెత్తారు. మీ తండ్రిగారి పాలన అడ్డం పెట్టుకొని సూట్ కేస్ కంపెనీలు సృష్టించి వేల కోట్లు దోచుకుని.. సాక్షి పత్రిక, భారతి సిమెంట్, సున్ దూరు ప్రవర్ ప్రాజెక్టు లాంటి కంపెనీలు స్థాపించింది ఎవరు? లోటస్పాండ్, బెంగళూరు ప్యాలెస్, ఇడుపులపాయ ఎస్టేట్ లాంటి ఎన్నో విలాసవంతమైన వనరులను సమకూర్చుకుంది ఎవరు? ఇవన్నీ నీకు ఎక్కడి నుంచి వచ్చాయి ఎలా సమకూర్చుకున్నావో ప్రజలకు వివరించగలవా? నీ అవినీతి సామ్రాజ్యాన్ని ఎలా ఏర్పరచుకున్నావో ప్రజలకు తెలియదు అనుకుంటున్నావా??? నీ నాలుగేళ్ల పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగెత్తిపోయారు ఎన్నికల వస్తే నీకు నీ పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు అధికార మదమెక్కి తప్పుడు మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోం పాదరక్షకులు ఇరిగిపోతాయని హెచ్చరించారు.

# జనసేన అధికారంలోకి వస్తే వైయస్సార్ సమాధిలోని అవినీతి సొమ్మును బహిర్గతం చేస్తాం




**తిరుపతి ( జనస్వరం )** : ఎన్నికలు దగ్గర పడే కొద్ది పాలక వైసిపి లో భయం పుట్టి సీఎం జగన్ భయపడుతున్నాడని తమ జనసేనాని భయపెడుతున్నాడని జనసేన పార్టీ నేతలు కిరణ్ రాయల్, రాజారెడ్డి, ముక్కు సత్యవంతుడులు వెల్లడించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో మంగళవారం మీడియా ముందు జనసేన నాయకులు రాజా మోహన్, సుమన్ బాబు, మునస్వామి, మనోజ్, కిషోర్, షరీఫ్, సాయి దేవ్, వినోద్ తదితరులతో కలిసి వీరు మాట్లాడుతూ ప్రధానమైన టీవీ5, ఏబీఎన్.. ఈనాడు, ఆంధ్రజ్యోతి పేపర్ ల గొంతు నొక్కడం సమంజసం కాదని, అలాగే ప్రధాన ప్రతిపక్ష నేతల ను టార్గెట్ చేసి మాట్లాడడం మానుకోవాలని హెచ్చరించారు. పిల్లికి బిక్షం పెట్టని సీఎం జగన్ పాలనలో తమ జనసేనాని రైతులకు ఆయన కష్టార్జితాన్ని పంచుతున్నారని కొనియాడారు.. మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను గడపగడపకు అతికిస్తుంటే జనం అసహ్యించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సజ్జల స్క్రిప్టును మంత్రులతో సహా సీఎం కూడా ఫాలో అవుతున్నారన్నారని, నేడు వైసిపి ఓటమి ఖాయమని, అర్థమైందని తెలుసుకుని జగన్ అండ్ కో ప్రెస్టేజ్ లో ఉన్నారన్నారు. తాము అధికారంలో రాగానే ఇడుపులపాయలోని వైయస్సార్ సమాధి ప్రాంగణంలో జగన్ దాచిన అవినీతి సొమ్మును బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. తిరుపతిలో గగమ్మ జాతరను భూమన జాతరగా మార్చుకున్నారన్నారు. వచ్చే మా పాలనలో స్వచ్ఛమైన వసూళ్ళు చేయని, భక్తులు ఇష్టపడి భయపడకుండా, స్వచ్ఛందంగా జరుపుకునే జాతరను జరుపుతామన్నారు, ప్రజలు కోరుకునే స్వచ్ఛమైన పాలన తమ జనసేన అందించనున్నదని కొనియాడారు.

# కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో జనచైతన్య శంఖారావం కార్యక్రమం



**రాజమండ్రి రూరల్ ( జనస్వరం )** : జనచైతన్య శంఖారావం కార్యక్రమం ధవలేశ్వరం క్వారీ కెనాల్ ఏరియాలో 27వ రోజు ప్రారంభించడం జరిగింది. ప్రారంభం నుంచి ఈ ప్రాంతంలో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ గారికి అపూర్వ స్వాగతం పలకడం జరిగింది. ఈ ప్రాంతంలో ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది రోడ్లు అసలే లేవు నడవడానికి సరైన దారి లేక స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కొక్కసారి నడిచే దారిలోకి పాములు కూడా వచ్చేస్తున్నాయి. దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. ముందు భాగంలో కల్వర్ట్ బ్లాక్ చేయడం వల్ల డ్రైనేజీ వాటర్ డ్రైనేజీలు నిండిపోయేలా వెనక్కి వచ్చేస్తున్నాయి. ఈ ప్రాంతంలో మేం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య రోడ్ల సమస్య మరియు డ్రైనేజీ వ్యవస్థ మేమున్న ప్రాంతం ఎగువ ప్రాంతం అయినా సరే మేము వాడిన వాటర్ బయటికి వెళ్లే దారి లేదు అని స్థానిక ప్రజలు వాపోడం జరిగింది. మమ్మల్ని పట్టించుకునే నాధులే లేరు మేము ఎన్నిసార్లు కంప్లైంట్ చేసిన కంప్లైంట్ కి ఎవరు రెస్పాండ్ కారు మేము చెప్పి చెప్పి విసిగి పోవడం జరిగిందని స్థానిక ప్రజలు చెప్పడం జరిగింది. దుర్గేష్ మాట్లాడుతూ నేను పంచాయతీ అధికారులతోటి మాట్లాడి తొందర్లోనే మీ సమస్య తీరుస్తానని, లేనిపక్షంలో ఆరు నెలల ఎలక్షన్లు వస్తాయని ఈ ఎలక్షన్లలో మీరు కచ్చితంగా జనసేన పార్టీనీ గెలిపించాలని ముందు ధవళేశ్వరంలో ఉన్న ప్రతి సమస్యను తీర్చడానికి ప్రయత్నిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం మట్టపర్తి నాగరాజు, దూది సాయి, ఆవాల శివ, పొట్టి శ్రీను, కుడిపూడి వెంకటేశ్వరరావు, శంకర్, కిరణ్, జిల్లా కార్యదర్శి బీర ప్రకాష్, కార్యదర్శి అమీనా, సూరాడ సత్తిబాబు, ఆటో బుచ్చి, జనసేన పార్టీ వేమగిరి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ కొప్పిశెట్టి రాజేష్, జంగా వినోద్, లోకేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**ఖమ్మం ( జనస్వరం )** : అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లే కార్యాచరణని చర్చించడానికి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఖమ్మం నగరంలోని ప్రతి డివిజన్ లో అదే విధంగా, రఘునాధపాలెం మండలంలోని ప్రతి గ్రామంలో కమిటీలు ఏర్పాటు చేయాలని, జెండా దిమ్మెలు నిర్మాణం చేయాలి అని నిర్ణయించడం జరిగింది. ప్రతి డివిజన్ లో స్థానిక నాయకత్వాన్ని ప్రోత్సహించి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు జగన్మోహన్ మిరియాల, ఖమ్మం జిల్లా నాయకులు బండారు రామకృష్ణ, హరిప్రియ, మేకల సైదులు, కొండా పవన్ ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు మెడబోయిన కార్తిక్, ఉపాధ్యక్షులు లయ దేవేందర్, షేక్ మాలిక్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు తుడం ఉత్తమ్ రాజు గుంత సత్యనారాయణ, బాణాల శ్రీకాంత్, సెక్రెటరీలు లింగాల పుల్లారావు, గుండ్ల పవన్ కళ్యాణ్, నగర కార్యవర్గ సభ్యులు శివరాత్రి రమణ కుమార్, దుర్గాప్రసాద్, గుండబోయిన నరేష్, ఉపేందర్, బుషి శ్రీనివాసరావు, విజయకుమారి, నరసింహారావు రఘునాదెపాలెం మండల నాయకులు స్రవంత్ కన్నా, విద్యార్థి విభాగం నాయకులు గంగాధర్, రాకేష్, విజయ్, రాము పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికై జనసేనకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని కోరిన మాకినీడి శేషుకుమారి



**పిఠాపురం ( జనస్వరం )** : జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాకినీడి శేషుకుమారి గారు గురువారం గొల్లప్రోలు పట్టణం కొత్తపేట చర్చి వీధిలో రాష్ట్ర అభివృద్ధికై ఒక ఛాన్స్ ఇవ్వండి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె జన సైనికులు, వీర మహిళలతో కలిసి ప్రతి గృహాన్ని సందర్శిస్తూ రాబోయే రోజుల్లో జనసేన పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంతేగాక వారికి జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు టౌన్ ప్రెసిడెంట్ వినుకొండ శిరీష, రూరల్ మహిళా ప్రెసిడెంట్ వినుకొండ అమ్మాజీ, గుండ్ర హరీష్, నారపరెడ్డి రాజా, రెడ్డి శ్రీకాంత్, గణేష్, శ్రీరామ్, మనీ, నాగు, కీర్తి శివప్రసాద్, హరీష్, రాజా, శ్రీరామ్, దుర్గ, చక్రధర్, శివ, కార్తీక్, మణికంఠ, సాయి కోటి, నూకరాజు, లక్ష్మణ్, సారధి ,కెలంగి వాసు, రెడ్డెం శ్రీకాంత్, చేదులూరి అర్జున్, వల్లభశెట్టి మనీ జనసేన నాయకులు గోపు సురేష్, బుర్రా విజయ్ బాబు,జన సైనికులు, తదితరులు పాల్గొన్నారు.

# బటన్ నొక్కుడు సీఎం జగన్ కు జైలు కాపురం తప్పదు




**ఏలూరు ( జనస్వరం )** : రాష్ట్రంలో మైనింగ్, ఇసుక, మద్యం వ్యాపారాల ద్వారా కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్న సీఎం జగన్మోహన్ రెడ్డి, నిజాయితీపరుడైన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గంప గుర్తుగా జనసేన పార్టీని, కాపులను తెలుగుదేశం పార్టీకి అమ్మేశారని, జనసేన పార్టీని తాకట్టు పెట్టారని, దుష్ప్రచారం చేస్తూ, దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని, కుక్కలు, నక్కలు, గాడిదలాంటి వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మొరుగుతున్నారని రెడ్డి అప్పలనాయుడు విమర్శించారు.. సంక్షేమ పథకాల లబ్ధిదారుల్లో 40 శాతమంది వైసిపి లబ్ధిదారులేనని,బాబాయ్ హత్య కేసులో తమ్ముడు అవినాష్ పాత్ర ఉందని, సిబిఐ నిర్ధారించడంతో తన కుటుంబ సభ్యులను కాపాడుకోవడానికి కాళ్ళ వేల పడుతున్న జగన్మోహన్ రెడ్డికి జైలు కాపురం తప్పదన్నారు.. ఏలూరు నియోజకవర్గంలో పనికిమాలిన ఎమ్మెల్యే ఆళ్ల నాని నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని, ఆయనకు ప్రజా సమస్యలు పట్టించుకునే తీరిక లేదని, నగరపాలక సంస్థ అధికారులతో సమీక్ష సమావేశాలు పేరుతో మీటింగ్లో ఏర్పాటు చేసి పత్రికల్లో ఫోటోలు కు ఫోజులు ఇవ్వడం తప్పా, 2006లో ఏర్పాటైన కాలనీలకు మౌలిక వసతులు కల్పించడంలోనూ, విలీన గ్రామాలైన కొత్తూరు మాదేపల్లి ఇందిరమ్మ కాలనీ వాసులకు సమస్యలు పరిష్కరించి వారికి మౌలిక వసతులు కల్పించకుండా ముఖం చాటేస్తున్నారని ఆరోపించారు.. ఈ మీడియా సమావేశంలో జనసేన నగర అధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, కార్యదర్శి కందుకూరి ఈశ్వరరావు, నాయకులు బోండా రాము నాయుడు,బెజవాడ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు..

## కన్నీళ్లు తాగి బ్రతుకుతున్నా మా బాధలు పట్టించుకునే వారు లేరు

**గుంటూరు ( జనస్వరం )** : మూడు నెలలుగా తాగటానికి గుక్కెడు మంచినీరు దొరక్క గొంతు ఎండుతుంది... ఎమ్మెల్యేకు, కార్పొరేటర్ కు ఎన్నిసార్లు చెప్పినా చేస్తాం చూస్తాం అంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారే కానీ పరిష్కారం చూపడం లేదు. నగరపాలక సంస్థ అధికారులను కలిసి తమ గోడు వినిపించుకున్నా కనీసం వినతిపత్రం కూడా తీసుకోలేదని కోదండరామయ్య కాలనీ వాసులు జనసేన పార్టీ అర్బన్ అధ్యక్షుడు సురేష్ ముందు తమ గోడుని వినిపించుకున్నారు. మూడు నెలలుగా 21 వ డివిజన్ పరిధిలోని కోదండరామయ్య కాలనీలో మంచినీటి ఎద్దడి నెలకొన్న సందర్భంగా జనసేన పార్టీ నేతలు శుక్రవారం ఆ ప్రాంతంలో పర్యటించారు. స్థానిక ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒకవైపు అసలే ఎండలు మండిపోతున్నాయి ఉక్కపోతతో అల్లాడుతున్నామని . మరోవైపు మంచినీళ్ళు ఎప్పుడు వస్తాయో తెలియక నిద్రాహారాలు మాని కూర్చోవలసి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడో అర్ధరాత్రి ఒక పది నిముషాలు మాత్రమే వస్తాయని మండిపడ్డారు. అవి కూడా ఒకరి ఇంటికి వస్తే మరొకరి ఇంటికి రావన్నారు. సమస్య గురించి ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, కార్పొరేటర్ గురవయ్య దృష్టికి తీసుకువెళ్లగా చేద్దాం చూద్దాం అంటూ కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటితుడుపు చర్యగా వాటర్ ట్యాంక్ పంపిస్తారని దీనివల్ల మాకు ఎలాంటి ఉపయోగం లేదని తమకు శాశ్వత పరిష్కారం కావాలన్నారు. ప్రభుత్వానికి పన్నులు కట్టించుకోవటం మీద ఉన్న శ్రద్ధ మౌళిక సదుపాయాలు కల్పించటంలో లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు పథకాలు వచ్చినా రాకపోయినా పరవాలేదు గుక్కెడు



మంచినీరు మాత్రం ఇవ్వండని స్థానికులు పాలకులను, అధికారులను కోరారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ స్పందిస్తూ మంచినీటి సరఫరాలో నెలకొన్న అంతరాయంపై పాలకులపై, అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రజలకు కనీస సదుపాయాలు కల్పించలేని సంక్షేమం దేనికని ప్రశ్నించారు. సంక్షేమం పేరుతో చేస్తున్న లక్షల కోట్ల అప్పు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయో అందరికి తెలుసన్నారు. తాగునీరు లేక స్థానిక ప్రజలు పడుతున్న బాధల్ని పట్టించుకునే నాధుడే లేదని ధ్వజమెత్తారు. వాటర్ డీఈ తో మంచినీటి సమస్యపై మాట్లాడారు. ఆదివారం లోపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే ఖాళీ బిందెలతో కార్పొరేషన్ ను ప్రజలను కలుపుకొని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, నగర కార్యదర్శిలు కొడగంటి రవి, మెహబూబ్ బాషా, పులిగడ్డ గోపి, డివిజన్ అధ్యక్షుడు చెన్నం శ్రీకాంత్, సయ్యద్ షర్ఫుద్దీన్, పవన్ హరి, పఠాన్ షరీఫ్, కగ్గా సాయి, ప్రతాప్, రామకృష్ణ, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించలేని పదవులు ఎందుకు ? జనసేన నాయకులు




**పాడేరు ( జనస్వరం )** : జనసేన పార్టీ పాడేరు మండల అధ్యక్షులు నందొలి మురళికృష్ణ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్ల కోసం హడావిడి చేస్తూ ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసిన ప్రజా ప్రతినిధులు ఎక్కడున్నారని, ప్రజల సమస్యలు పరిష్కరించలేని పదవులు అవసరమా అని అని తక్షణమే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపన చెప్పలని అన్నారు. ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాడేరు మండల కేంద్రములో మినుములురు గ్రామంలో జనసైనికులు పర్యటించారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని మేజర్ గ్రామ పంచయతీ పరిధిలో కొన్ని విధుల్లో ఇప్పటికీ ప్రజలు ముళ్ళపొదల మధ్య జీవనం సాగిస్తున్నారని ప్రజలకు నెరవేర్చాలేని హామీలు ఇస్తూ, మోసం చేస్తున్న నాయకులు ఉన్నంత వరకు అభివృద్ధి చెందేది నాయకుల ఆస్తులు మాత్రమేనని ప్రజలు మాత్రం ఎక్కడి సమస్యలు అక్కడే నిలిచి మోసపోతూన్నారని అన్నారు. విష సర్పాల బారిన పడి పాముకాటుకు గురైన వారు, ఎందరో సమయానికి వైద్యం అందక ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మినుములురు గ్రామంలో వైసీపీ పార్టీ గడప గడప కార్యక్రమంలో సమస్యలు ఉన్నాయి మంచినీటి సౌకర్యం కల్పించాలని,నీరు కలుషితం వల్ల అనారోగ్యలకు గురిఅవుతున్నారు అని గ్రామస్తులు తెలియచేసినప్పటికి త్వరలోనే మంచి నీటి సమస్య నెరవేరుస్తామని హామీ ఇచ్చి, సమస్య గాలిలొ దీపంలా వదిలేసి ఏదో గొప్పలు చెప్పడానికే ఈ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది అని తెలిపారు. అలాగే ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించలేని మరుక్షణం నిరశన కార్యక్రమం బలంగా ముందుకు తీసుకెళ్ళి కాళి బిందెలతో ITDA ముట్టడి చేసి నిరసన తెలియజేస్తాయమని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాడేరు మండల అధ్యక్షులు నందొలి మురళికృష్ణ, మండల నాయకులు వంపూరూ సురేష్, కించే దేవేంద్ర ప్రసాద్, మఱ్ఱి అశోక్, గెమ్మెలి కృష్ణ,పాంగి ప్రసాద్, వార్డ్ మెంబర్, గ్రామస్తులు పూజారి గంగమ్మ, కొర్ర శాంతి, లలిత, అనేక మంది జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి పదవిని అడ్డంపెట్టుకొని కార్పొరేట్ మాఫియా నడిపిన వ్యక్తి జగన్ రెడ్డి

**విశాఖపట్నం ( జనస్వరం )** : 'అసమర్ధ వైసీపీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని ప్రజలు ఈవీఎం బటన్ నొక్కి ఇంటికి పంపించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. పదవి పోతుందని, జైలు గోడల మధ్యనే జీవితం ఉండబోతోందని తెలిసి నోటికి ఏదొస్తే అది జగన్ మాట్లాడుతున్నార'ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కోన తాతారావు అన్నారు. సీఎం జగన్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కోన తాతారావు మాట్లాడుతూ ''ఓటమి భయంతో ఫ్రస్ట్రేషన్ లో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిపై ముఖ్యమంత్రి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. తోలుబొమ్మలాటలో కేతిగాడికీ, సర్కస్ లో బఫూన్ కీ ఎంత విలువ ఉందో జగన్ రెడ్డి మాటలకీ, హావభావాలకీ అంతే విలువ ఉందని ప్రజలు భావిస్తున్నారు. పాలన చేయమని మెజారిటీ ఇస్తే ఏం చేయాలో తెలియక శ్రీ పవన్ కల్యాణ్ గారి మీద అర్ధంపర్ధం లేని వ్యాఖ్యలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ప్రజల గురించి ఆలోచించాల్సిన వ్యక్తి ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రతిపక్షాల గురించి విమర్శలు చేయడం అంటే పాలన గాలికి వదిలేశాను అని చెప్పడమే. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డుకీ, కాజ దగ్గర పవన్ కల్యాణ్ గారు కొనుగోలు చేసిన భూమికీ లింక్ పెట్టి పిచ్చి రాతలు రాస్తూ జగన్ పత్రిక, ఛానెల్ శునకానందం పొందుతున్నాయి. అసలు ఇన్నర్ రింగ్ రోడ్డు అనే దానికి నోటిఫికేషన్ లేదు. ప్రకటన కూడా లేని ఇన్నర్ రింగ్ రోడ్డుకీ, పవన్ కల్యాణ్ గారి స్థలానికీ ఏమైనా సంబంధం ఉందా? అర్ధంలేని విమర్శలు చేస్తున్నారు. రాజధాని ప్రాంతంలో స్థలం కొనుక్కొని ఇల్లు కట్టుకోవాలి అనుకోవడం తప్పా? జగన్ రెడ్డిలా ప్రతి మెట్రో సిటీలో ఒక ప్యాలెస్ కట్టుకోవడం పవన్ కళ్యాణ్ గారికి తెలియదు. సూట్ కేసు కంపెనీలతో డబ్బు కొల్లగొట్టడం పవన్ కళ్యాణ్ గారికి చేతకాదు. తమ ఆస్తుల విలువ పెంచుకోవడం కోసం రింగు రోడ్డులను అష్ట వంకర్లు తిప్పడానికి అలవాటుపడ్డ వ్యక్తులు ఎవరైనా ఉన్నారు అంటే అది జగన్ రెడ్డి, ఆయన తండ్రి మహా మేత మాత్రమే. పవన్ కళ్యాణ్ గారు ప్రజల కోసం ఆలోచించే నాయకుడు. ఎవరైనా కష్టాల్లో ఉంటే చేతనైన సాయం చేసి భుజం కాసే వ్యక్తి. వైసీపీ పాలనలో 3 వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం పరామర్శించిన దాఖలాలు వైసీపీ నాయకుడికి లేవు. ఇడుపులపాయ నేల మాళిగల నుంచి తీసి, కనీసం రైతు కుటుంబాలకు ఒక్క పైసా అయినా ఇచ్చారా? సొంత డబ్బు సరే. ప్రభుత్వం నుంచి ఇవ్వాల్సిన ఆర్థిక సాయాన్ని కూడా ఆపేసిన నిరంకుశుడు జగన్ రెడ్డి. అమరావతి రాజధానిని నాశనం చేయడంలో జగన్ కుట్రపూరితంగా వ్యవహరించి హైదరాబాద్ లో తన ఆస్తుల విలువ పెంచుకున్నారు. జగన్ కి హైదరాబాద్ లో ఉన్న ఆస్తుల మీద ఉన్న ప్రేమతో అమరావతిని చంపే కుట్ర చేస్తున్నారు.




తండ్రి పాలన అడ్డుపెట్టుకొని కార్పొరేట్ మాఫియా నడిపిన వ్యక్తి జగన్ రెడ్డి. క్విడ్ ప్రో కో అలవాటు చేసుకున్న వ్యక్తులకు ప్యాకేజీల గురించి బాగా తెలుసు. దీనిలో జగన్ రెడ్డిది ఆరితేరిన చేయి. పారిశ్రామికవేత్తలను భయపెట్టి సాక్షిలో పెట్టుబడులు పెట్టించుకున్నది నిజం కాదా? ఇప్పటికీ సీబీఐ కోర్టులో కేసులు నడుస్తున్నది నిజం కాదా..? ఛార్జ్ షీట్ సీఎంగా పేరున్న జగన్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొంటే మంచిది. ఏకపాత్రాభినయం చేస్తూ ఎంత గొంతు చించుకున్నా జగన్ రెడ్డిలోని అపరిచితుడిని ప్రజలు మర్చిపోరు" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ భీమిలి నియోజకవర్గ ఇంఛార్జి పంచకర్ల సందీప్, విశాఖపట్నం నార్త్ నియోజకవర్గ ఇంఛార్జి పసుపులేటి ఉషాకిరణ్, విశాఖ నగరపాలక సంస్థ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్, పార్టీ నాయకుడు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## జనశక్తి బూత్ స్థాయి బలోపేతం కృషి చేస్తున్న ఎల్బి నగర్ శిరీష పొన్నూరు



**హైదరబాద్ ( జనస్వరం )** : జనశక్తి బూత్ స్థాయి బలోపేతం లో భాగంగా, ఎల్బి నగర్ నియోజకవర్గంలో బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం దిశగా నిన్న సాయంత్రం నియోజక వర్గ కో ఆర్డినేటర్ శ్రీమతి శిరీష పొన్నూరు గారు కోతపేట లోని 1,2,3,4 & 20,21,22 బూత్ లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. వారి దృష్టికి సమస్యలు తీసుకొచ్చారు. రోడ్డు పనులు, డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయకపోవడం, దళిత బంధు పిల్లల ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేకపోవడం సమస్యలు వివరించారు. వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్లి సమస్య పరిష్కారం అయ్యేదాకా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల కృష్ణ, శ్యామ్, గౌతమ్, అక్షయ్, లింగం, శివ, రాజశేఖర్, శ్రీను, వీర మహిళలు వెంకట లక్ష్మి, శాంతి, రాధిక పాల్గొన్నారు.

## విడివాడ రామచంద్ర రావు ఆధ్వర్యంలో జనంలోకి జనసేన – జనం కోసం జనసేన కార్యక్రమం



**తణుకు ( జనస్వరం )** : తణుకు పట్టణంలోని 24వ వార్డు నుండి తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ఆధ్వర్యంలో జనంలోకి జనసేన జనం కోసం జనసేన అనే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలను, ఆశయాలను రాష్ట్ర ప్రజలకు ఆయన చేసిన సేవలను తెలియజేశారు. మీడియాతో విడివాడ రామచంద్రరావు మాట్లాడుతూ తణుకు మున్సిపాలిటీలో ఏ వార్డులో చూసిన పారిశుధ్యం లేదని మౌల్డ్ సదుపాయాలు డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి పైప్ లైన్ అసలే బాగోలేదని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి దయవల్ల చెత్త పన్ను పెరిగిందని పన్నుల భారం పెరిగిందని, విడివాడ రామచంద్ర రావు గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు, వీరమహిళల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసుల్లో జైలుకి వెళ్ళి వచ్చిన జనసైనికులను, గ్రామస్తులను కలిసిన పవన్ కళ్యాణ్



**న్యూస్ ( జనస్వరం )** : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జి వినుత కోటా గారు భర్త కోటా చంద్రబాబు గారు హైదరాబాద్ లో ప్రత్యేకంగా కలవడం జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గం , చిందేపల్లి గ్రామస్తులు తమ ఊరికి వెళ్ళే ఆర్ అండ్ బి రహదారిని ఈసీఎల్ సంస్థ మూసివేసిందని పవన్ కళ్యాణ్ గారితో గ్రామస్థులు వినుత గారితో సమావేశంలో పాల్గొని తెలియజేశారు. ఈ రోడ్డు కోసం జనసేన చేపట్టిన పోరాటం, పోలీసు కేసులు తదితర పరిణామాలను సంబంధించిన పూర్తి సమాచారాన్ని క్షుణ్ణంగా వీడియోలు చూసి తెలుసుకున్నారు. గ్రామస్తులకు అండగా ఉంటామని న్యాయం కోసం నిలబడతామని, త్వరలో చిందే పల్లి గ్రామానికి వస్తానని పవన్ కళ్యాణ్ గ్రామస్థులకు భరోసా ఇచ్చారు. అనంతరం వినుత కోటా గారు, భర్త కోటా చంద్రబాబు గారితో ప్రత్యేకంగా సమావేశమై 45 నిమిషాల పాటు సుదీర్ఘంగా నియోజవర్గంలో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలను , ప్రజల సమస్యల పై చేస్తున్న పోరాటాలను, అధికార పార్టీ వినుత కోటాపై ఇదివరకే పెట్టిన అనేక అక్రమ కేసుల గురించి, పలు మార్లు వారిపై చేసిన దాడుల గురించి అన్ని వివరాలు పూర్తిగా తెలుసుకున్నారు. నియోజకవర్గం లో వినుత గారు బలంగా చేస్తున్న పోరాటాలను అభినందించారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా ఈ క్రూరమైన వైసీపీ ప్రభుత్వాన్ని ఎదుర్కొనేలా వ్యూహాత్మకంగా నియోజకవర్గంలో పార్టీ గెలవడానికి ఎలా ముందుకు వెళ్ళాలనే విషయాలపై సుదీర్ఘంగా చర్చించి అనేక సలహాలు, సూచనలు వినుత గారికి భర్త కోటా చంద్రబాబు గారికి అధినేత తెలియజేశారు. బలంగా పోరాట స్ఫూర్తిని కొనసాగించి ప్రజలకి అండగా నిలబడాలని, పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని పవన్ కళ్యాణ్ గారు బరోసా ఇచ్చారు. అధినేత ఇచ్చిన అన్ని సూచనలు, సలహాలు పాటించి రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో గెలుపే ధ్యేయంగా మరింత ఉస్తాహంతో ముందుకు వెళతామని వినుత గారు పవన్ కళ్యాణ్ గారికి తెలియజేశారు. చిందేపల్లి రోడ్డు సమస్యలో అక్రమ కేసుల్లో జైలుకి వెళ్ళి వచ్చిన జనసైనికులను, గ్రామస్తులను పవన్ కళ్యాణ్ గారు కలిసి భరోసా, ధైర్యం ఇచ్చారు.

## అంగరంగ వైభవంగా నకరికల్లు జనసేన పార్టీ జెండావిష్కరణ



**సత్తెనపల్లి ( జనస్వరం )** : నకరికల్లు మండలం నకరికల్లు గ్రామంలో జనసేన పార్టీ జండా ఆవిష్కరణలు, నకరికల్లు గ్రామ కమిటీ సభ్యులు మరియు పెద్దల ఆహ్వానం మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు, మరియు జిల్లా కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామ పొలిమేర నుంచి జెండా ఆవిష్కరణకు వెళ్లే దారి పొడవునా భారీ ర్యాలీ ,డీజే, పెద్దల ఆశీర్వచనాలతో, నీరాజనాలతో, మహిళల హారతులతో అంగరంగ వైభవముగా జరిగింది.. జనసేన పార్టీ నగరికల్లు గ్రామ కమిటీ వారు ఏర్పాటు చేసిన నాలుగు నూతన పార్టీ జెండాలను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యాలరావు, బిట్రగుంట మల్లిక, జిల్లా ప్రధాన కార్యదర్శి నారదాసు ప్రసాద్, జిల్లా కార్యదర్శి యర్రంశెట్టి రామకృష్ణ,జిల్లా సంయుక్త కార్యదర్శిలు సిరిగిరి శ్రీనివాసరావు, తిరుమల శెట్టి మల్లేశ్వరి, అధికార ప్రతినిధి తవిటి భవన్నారాయన అధిక సంఖ్యలోజనసేన అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి పక్షాలను విమర్శించే వైఖరిని జగన్ రెడ్డి విడనాడాలి



**ముమ్మిడివరం ( జనస్వరం )** : జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, ముమ్మిడివరం నియోజకవర్గం ఇన్చార్జి పితాని బాలకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు ఏం మేలు చేయగలవో చెప్పుకోవడం మాని ప్రతి పక్షాలను విమర్శించే వైఖరిని జగన్ మోహన్ రెడ్డి విడనాడాలన్నారు. మత్స్యకార సదస్సులో మత్స్యకారులు నువ్వేం చేసావో.. ఏం చేస్తావో చెప్పుకోవడం మాని చంద్రబాబును, పవన్ కళ్యాణ్ ను విమర్శలు చేసిన నిన్ను త్వరలో ప్రజలు కోడిగుడ్లుతో కొట్టి తరిమి కొడతారన్నారు. దత్తపుత్రుడు అనే పదానికి అర్థం తెలియని వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి. నువ్వు ఎప్పుడు ఎన్నికలు పెట్టినా 175లో 17సీట్లు కూడా రావు. ప్రజలు నిన్ను ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ పూర్తి స్థాయిలో రాష్ట్ర పర్యటన ప్రారంభిస్తే నీ పునాదులు కదలడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమమలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## దొంగలకు దొంగ జగన్మోహన్ రెడ్డి – పోస్టర్ ఆవిష్కరణ



**తిరుపతి ( జనస్వరం )** : జగన్మోహన్ రెడ్డి దొంగలకు దొంగ.. జగన్ అండ్ కో అంటూ పోస్టర్ విడుదల చేసి జగన్మోహన్ రెడ్డి డొల్లతనాన్ని ఎత్తిచూపుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ "పాపం పసివాడు అంటూ పోస్టర్ ను ట్వీట్ చేసిన వెంటనే, జగన్ రెడ్డి అండ్ ముఠా ఉలిక్కి పడ్డారని తిరుపతి జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్ అన్నారు. మీరు సినిమా తిస్తాం అంటారు, మేము సినిమా తీసి చూపించాం, జగన్మోహన్ రెడ్డి అండ్ కో దుర్మార్గాలపై రోజుకో పోస్టర్ ను విడుదల చేస్తామని అన్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలని, వైఎస్సార్ కాంగ్రెస్ ను అద్దెకు తెచ్చుకుని కబ్జా చేశాడని, రాష్ట్రమంతా జగన్మోహన్ రెడ్డి అండ్ కోలతో కబ్జాలమయం అయిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, రాజేష్ యాదవ్, హేమ కుమార్, ముక్కు సత్యవంతుడు, బలరామ్, మునస్వామి, కిషోర్, మనోజ్, షరీఫ్ పాల్గొన్నారు.

## నాడు నేడు కార్యక్రమం మీద మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ కు వినతిపత్రం



**కాకినాడ ( జనస్వరం )** : నేడు కాకినాడ సిటిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ గారికి నాడు నేడు కార్యక్రమం మీద జనసేన పార్టీ రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేయడం జరిగినది. ఈ సందర్భంగా గత నాలుగు ఏండ్లుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామంటూ చెప్పుకుంటున్న "నాడు-నేడు" కార్యక్రమంపై వివరాలు కోరారు. ఆర్భాటంగా వై.ఎస్.ఆర్ పార్టీ ఊదరగుడుతున్న ఈ కార్యక్రమం ద్వారా కాకినాడ సిటిలో ప్రభుత్వ పాఠశాలలో యెన్ని అభివృద్ధి పనులు ప్రతిపాదించారు మరి వాటిలో ఎన్నిటికి ఆమోదం ప్రభుత్వం అనుమతించింది అని, వాటిలో ఎన్నిటిని ఇప్పటివరకు పూర్తిచేసారో తెలియచేయాలని కోరారు. ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటో దీనిబట్టే తెలుస్తుందన్నారు. ప్రచార ఆర్భాటం, ఉపాధ్యాయులపై మనసులో అక్కసు తప్ప అభివృద్ధిపై ఈ వై.సి.పి కి శ్రద్ధ లేదని ప్రజలు అనుకుంటున్నారని విమర్శించారు. జనసేన పార్టీ ఈ వై.సి.పి ప్రభుత్వ వైఫల్యాలను సరిచేసుకునే వరకు ప్రజల తరపున అలుపెరుగని పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటి ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ ర్యాలీ రాంబాబు, సిటీ కార్యదర్శి రామారావు, వార్డు ప్రెసిడెంట్లు శ్రీమన్నారాయణ, మనోహర్ గుప్త, ఆకుల శ్రీనివాసు, జనసేన నాయకులు భగవాన్, తోట నరసింహకుమార్, అమర్, ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు జనసేన పార్టీ సిమెంటు బెంచ్ లు




మర్రిపాడు ( జనస్వరం ) : మర్రిపాడు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన నాయకుడు శ్రీరామ మనోహర్ సౌజన్యంతో పల్లె పల్లెకు జనసేన పార్టీ సిమెంటు బెంచ్ లు ఏర్పాటు చేశారు. 10వ విడత ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా కృష్ణాపురం బెడుసుపల్లి గ్రామంలో జనసేన పార్టీ మర్రిపాడు మండల అధ్యక్షురాలు ప్రమీలా ఓరుగంటి, జనసైనికులు చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షురాలు ప్రమీల ఓరుగంటి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు పది బెంచ్ లు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన జనసేన నాయకులు. శ్రీరాం మనోహర్ గారికి మర్రిపాడు మండల జనసేన పార్టీ తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండల కమిటీ సభ్యులు బద్దిక సందీప్ వెంకటసుబ్బయ్య, రాజేష్, వెంకటేష్, గురుచరణ్ శ్యామ్, మంచాల వెంకటేష్, చిన్నా జనసేన పాల్గొన్నారు.

## బొబ్బిలిలో "ఆంధ్రా జనం – పోయాం మోసం" కార్యక్రమం



**బొబ్బిలి ( జనస్వరం )** : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు, వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ లక్షంగా బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ Dr. గిరాడ అప్పలస్వామి జనసేన ప్రజా చైతన్య యాత్ర సాగిస్తున్నారు. అందులో భాగంగా "ఆంధ్రా జనం – పోయాం మోసం " అనే కార్యక్రమాన్ని 21వ రోజు బొబ్బిలి మండలం ఇందిరమ్మ కాలనీలో ఇంటింటా ప్రచారం చెయ్యడం జరిగింది. బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ Dr.గిరాడ అప్పలస్వామి గారి సమక్షం జనసేన పార్టీ ని బలోపేతం చేసే దిశగా పార్టీని ముందుకు నడిపిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి హామీ ఇస్తున్నారు. ప్రభుత్వంపై పోరాటానికి కార్యాచరణ రూపొందిస్తూ ముందుకు వెళ్తున్నారు. జనసైనికులు మరియు బొబ్బిలి నియోజకవర్గ జనసైనికులు పాల్గొన్నారు.